మెట్రో అనుబంధ వ్యవస్థకు డీపీఆర్

యూఎంటీసీఎల్‌కు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం

ఈనాడు, అమరావతి

బెజవాడలో నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్(ఎన్ఎంటీ), ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్(ఐపీటీ) ఏర్పాటుకు అవసరమైన డీపీఆర్‌ను తయారుచేసే బాధ్యతలను గురుగావ్‌కు చెందిన అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్(యూఎంటీసీఎల్)కు అప్పగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలో మెట్రోకు కింద భాగంలో అనుబంధంగా ఉండే సమగ్రమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంలో భాగంగా డీపీఆర్ తయారీకి టెండర్లను ఆహ్వానించారు. దీనిలో భాగంగా మెట్రోకు కింది భాగంలో విజయవాడ నగరంలో సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ ట్రాక్‌లు లాంటివి ఎక్కడెక్కడ ఏర్పాటు చేయొచ్చనేది పరిశీలించి.. సమగ్ర ప్రణాళికను తయారుచేస్తారు. ఎల్అండ్‌టీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ లిమిటెడ్, దిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్, యూఎంటీసీఎల్ సంస్థలు పోటీపడ్డాయి. ఈ మూడు సంస్థల టెండర్లను జూన్ 01న తెరిచారు. వీటిలో రూ.89.95లక్షలకు బిడ్ దాఖలు చేసిన యూఎంటీసీఎల్‌ను అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎఎంఆర్‌సీఎల్) ఆధ్వర్యంలో ఎంపిక చేశారు.

ఈనాడు అమరావతి

గురువారం 17 ఆగస్టు 2017 20 పేజీలు

అమరావతి సిగలో...
ఆరోగ్య మల్లి

ఘనంగా కళాశాల ఆస్పత్రికి శంకుస్థాపన
వచ్చే ఏడాది అక్టోబరు 2 నాటికి తొలి దశ పూర్తి
రాజధానిలో అత్యున్నత సంస్థల రాకకు కృషి
ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



కింగ్స్ ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌లను గజమాలతో సత్కరిస్తున్న రాజధాని రైతులు

ఈనాడు - అమరావతి: నవ్యాంధ్ర అభివృద్ధిలో బుధవారం మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఏడాదిన్నర క్రితం వచ్చిన ప్రతిపాదన ఎట్టకేలకు వాస్తవ రూపం దాల్చింది. అమరావతిలో ఎయిమ్స్, బీఆర్‌షెట్టి ఆసుపత్రి సముదాయం, అమృత, ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాల సరసన కింగ్స్ ఆసుపత్రి చేరింది. ఐరోపా ఖండంలోనే పేరెన్నికగల కింగ్స్ ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా విజయవాడలో బుధవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించింది. దాదాపు 150 ఎకరాలలో ఏర్పాటు కానున్న ఈ సంస్థలో వైద్య, నర్సింగ్ కళాశాలలతో పాటు, వివిధ అంశాలకు సంబంధించి పరిశోధన కేంద్రాలు రానున్నాయి. వచ్చే ఏడాది అక్టోబరు, 2వ తేదీ నాటికి తొలి దశ సిద్ధం కానుంది. సభకు వైద్య, నర్సింగ్ విద్యార్థులు, నవులూరు, **(మిగతా 19లో)**

దసరా మరింత వైభవంగా



ఈనాడు-ఈటీవీతో దుర్గగుడి ఈవో సూర్యకుమారి

ఈనాడు–అమరావతి

ఇంద్రకీలాద్రిపై జరగబోయే దసరా శరన్నవరాత్రోత్సవాలలో ఉచిత దర్శనం చేసుకునే సామాన్య భక్తులకే తమ తొలి ప్రాధాన్యం ఉంటుందని దుర్గగుడి ఈవో సూర్యకుమారి వెల్లడించారు. ఈ ఏడాది నగరోత్సవాన్ని కనులపండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె చెప్పిన విశేషాలు..

ఫోన్ ఇన్ వివరాలు.. 9లో

అమ్మవారి రూపాలతో పాటు ఆలయం మొత్తం పూలతో అలంకరిస్తాం. తెప్పోత్సవం సైతం ఈ ఏడాది వైభవంగా నిర్వహిస్తాం. తెప్పోత్సవాన్ని గతంలో కొద్దిమంది మాత్రమే దుర్గాఘాట్‌లో కూర్చుని తిలకించేవాళ్లు. ప్రస్తుతం పున్నమీ ఘాట్ మీదుగా వెళ్లడంతో అక్కడ కూడా భక్తులు కూర్చుని తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో కంటే నాలుగు రెట్లు ఎక్కువ మంది దర్శించుకునే సౌలభ్యం కలిగింది. తెప్పోత్సవాన్ని లేజర్‌షో మధ్యలో నుంచి వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఆలయంపై ఇరుకిరుకుగా ఉన్న నిర్మాణాలన్నీ తొలగించడం వల్ల భక్తుల దర్శనం సులభతరమైంది. నాలుగు పవర్‌లిఫ్ట్‌లు దసరా నాటికి అందుబాటులోనికి వస్తాయి. వీటిలో ఒకటి ప్రత్యేకంగా వికలాంగులు, వయోపౌరుల కోసం కేటాయిస్తాం. ఆలయంలో నియామకాల విషయంలో ఇటీవల వచ్చిన అప్రతిష్ఠను తొలగించేందుకు మరింత పక్కాగా ప్రక్రియను నిర్వహిస్తున్నాం. తాత్కాలిక సిబ్బందిని తీసుకున్నా, గుత్తేదారులను ఎంపిక చేసినా.. అంతా పారదర్శకంగా ఉండేలా చూస్తున్నాం. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడం వల్ల ఆలయానికి ఏటా ఖర్చయ్యే డబ్బులు ఆదా అయ్యే అవకాశం ఉన్నా.. ఒకేసారి భారం పడుతుంది. దానిని తట్టుకునే ఆర్థిక పుష్టి లేదు. భక్తుల నుంచి ఎక్కువగా విమర్శ వస్తున్న రూ.300 టిక్కెట్ల విషయంలో నిర్ణయం తీసుకోలేం. ప్రభుత్వ అనుమతితో ఇది జరగాల్సి ఉంది. దేవస్థానానికి అనుబంధంగా తాజాగా వచ్చిన 19 ఆలయాలతో కలిపి 30కు పైగా ఉపాలయాలు ఉన్నాయి. వాటన్నింటిలో దూపదీప నైవేద్యాలు, ఉత్సవాల నిర్వహణపై ప్రస్తుతం దృష్టిసారించాం. వాటికి ఉన్న భూములు, వాణిజ్య ఆదాయ వనరులపైనా దృష్టి పెట్టాం. ఆదాయ సృష్టికి వాణిజ్య భవనాలు సహా అన్నింటి ద్వారా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.



భళా బాలకా! : పదిగంటలపాటు బోరుబావిలో నరకయాతన అనుభవించిన చిన్నారి చంద్రశేఖర్‌ని బయటకు తీసిన వెంటనే కలెక్టర్ కోన శశిధర్, గ్రామీణ ఎస్పీ వెంకటప్పలనాయుడు, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం ఆనందంతో కేరింతలు కొట్టారు. బాహుబలిలా పైకెత్తారు. ఆ పిల్లాడి నిబ్బరం చూసి ఆశ్చర్యపోయారు.



బయటకు తీసిన బాలుడిని వైద్యం కోసం తరలిస్తూ...



బాధ, ఆనందం మిళితమైన వదనంతో చంద్రశేఖర్ తండ్రి




చిన్నారి చంద్రశేఖర్ కి 108 వాహనంలో వైద్య సేవలు చేస్తున్న వైద్యబృందము..



గుంటూరు ఆస్పత్రిలో అంబులెన్స్ అద్దంలోంచి కొడుకును చూస్తున్న తల్లి అనూషా

చంద్రశేఖరా.. మృత్యుంజయా

గుంటూరు జిల్లా వినుకొండ మండలం ఉమ్మడివరంలో బోరుబావిలో నుంచి బాలుడిని బుధవారం వేకువ ఘడియల్లో బైటకు తీసినప్పుడు ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. మృత్యువును జయించిన చంద్రశేఖర్‌ను ఆస్పత్రికి తరలించేవరకు కనిపించిన దృశ్యాలివి.



మాటకు మానవ జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంది. మన పిల్లలు చక్కని భావవ్యక్తీకరణ నైపుణ్యాలతో ఎదగాలంటే తల్లిదండ్రులుగా మన బాధ్యత ఎంతో ఉంది. ఆ దిశగా ఏం చేయాలో సూచించే ప్రత్యేక కథనం...

మాటల వసపోద్దాం..

మధ్యపేజీల్లో



మంగళగిరి సమీపంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీజీపీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆయుధాలు, పోలీసుల విన్యాసాలను తిలకించారు. తుపాకీని పరిశీలిస్తున్న సీఎం. ..3లో

నిషేధం మాటున దందా!



రెండు జిల్లాల్లో రూ.కోట్లలో వ్యాపారం

పోలీసులు, నేతలకు భారీగా ముడుపులు

రాజధానిలో తూతూమంత్రంగా దాడులు

కింది స్థాయి వ్యక్తులే బలిపశువులు

మార్కెట్‌లో విచ్చలవిడిగా గుట్కా, పాన్ మసాలా


ఏదైనా వస్తువును నిషేధిస్తే.. దాన్ని మార్కెట్‌లో అమ్ముకోవడానికి అక్రమార్కులు నానా తంటాలు పడుతుంటారు. కానీ గుట్కా విషయంలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. దీన్ని బూచిగా చూపించి వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఆరోగ్యానికి హానికరం అంటూ వాటి విక్రయాలను సుప్రీంకోర్టు నిషేధించింది. ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీన్ని పలువురు తమకు అనుకూలంగా మలచుకుని చీకటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్ట రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు.

ఈనాడు, అమరావతి

రాజధాని ప్రాంతంలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో గుట్కా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. రెండు జిల్లాల్లో కొందరు రహస్యంగా తయారు చేస్తుండగా, మరికొందరు వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి భారీగా నిల్వ ఉంచుతున్నారు. ఇక్కడి నుంచి నమ్మకస్తుల ద్వారా దుకాణాలు, బంకులకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఈ వ్యాపారం రూ. కోట్లలో జరుగుతోంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఠంచనుగా డబ్బులు తీసుకుంటూ కిమ్మనడం లేదు. లెక్క కోసం నామమాత్రంగా దాడులు చేసి కింది స్థాయి వ్యక్తులను పట్టుకుని కేసులు నమోదు చేసి చేతులు దులుపేసుకుంటున్నారు. గుట్కా వ్యాపారుల లాభాలు చూస్తే కళ్లు తిరగకమానవు. ఒక్కో బ్రాండ్‌కు ఒక్కో విధంగా డిమాండ్ ఉంది. హోల్‌సేల్ వ్యాపారులకు రూ. 45లక్షల నుంచి రూ. 50లక్షల వరకూ ఉంటుంది. వీటిలో నుంచి పన్నుల రూపంలో చెల్లించేది ఒక్క రూపాయి కూడా లేదు. అడ్డదారుల్లో ఆయా శాఖల అధికారులకు వారి స్థాయిని బట్టి రూ. 2. 5లక్షల నుంచి రూ. 3లక్షల వరకూ హోల్‌సేల్ వ్యాపారులు అందజేస్తున్నారు.

అమలు కాని నిషేధం

ఆహార ఉత్పత్తుల ప్రమాణాలకు సంబంధించి.. ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు-2011 చట్టం నిర్దేశిస్తోంది. దీని ప్రకారం పొగాకు, నికోటిన్, వంటి వాటిని ఆహార పదార్థాల్లో వినియోగించకూడదు. పైగా వీటిని తీసుకోవడం ప్రాణాంతకమైనదనిపలు నివేదికలు వెల్లడించాయి. జాతీయ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం దాదాపు 3,095 రసాయనాలు పొగాకు ఉత్పత్తుల్లో ఉన్నాయి. వీటిలో 28 రకాల రసాయనాల వల్ల క్యాన్సర్ వస్తుందని తేల్చారు. నోటి కాన్సర్‌కు గురవుతున్న వారిలో దాదాపు 90 శాతం మంది వీటిని వినియోగించడమే కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గ్లోబల్ ఆడిట్ టొబాకో సర్వే గణాంకాల ప్రకారం.. దేశంలో 20కోట్ల మంది పైగా గుట్కా, పాన్‌మసాలా వంటి వాటిని తీసుకుంటున్నారని తేలింది. దీనివల్ల మరణాల రేటు కూడా అధికంగా ఉంటోంది. ప్రపంచంలోనే మన దేశంలో నోటి క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గతేడాది దేశ వ్యాప్తంగా వీటి అమ్మకాలను ఏ రూపంలో ఉన్నా పూర్తిగా నిషేధించింది. కానీ అమలు విషయానికి వచ్చేసరికి అధికారుల్లో చిత్తశుద్ధి కొరవడింది. ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన ప్రజాప్రతినిధులు, నిషేధాన్ని అమలు చేయాల్సిన వ్యాపారులు ఇచ్చే ముడుపులు తీసుకుని కళ్లు మూసుకుంటున్నారు. అన్నిచోట్లా పెద్దఎత్తున అమ్మకాలు సాగుతున్నాయి.



వివిధ మార్గాల్లో రవాణా

గుట్కా తయారీ, సరఫరాలో రెండు జిల్లాల్లోని పలువురు వ్యాపారులు సిద్ధహస్తులు. తమ వ్యాపారానికి అడ్డురాకుండా పోలీసులకు నెలవారీ మామూళ్లు ఇస్తూ రోజురోజుకూ తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. విజయవాడలోని ఆటోనగర్‌లో రహస్యంగా పలు బ్రాండ్ల పేరుతో వీటిని తయారు చేస్తున్నారు. ఇక్కడి నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తుంటారు. నగర శివారు భవానీపురంలో నిఘా తక్కువగా ఉంటుందని పెద్దఎత్తున సరకును తెచ్చి నిల్వ చేస్తుంటారు. ఇటీవల కాలంలో పలుసార్లు భారీగా సరకును విజిలెన్సు, టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లోనూ ఓ వ్యక్తి రహస్యంగా తయారు చేస్తున్నాడు. పట్నంబజారు, ఏటుకూరు రోడ్డు, పాత గుంటూరు, రైలుపేట, తదితర ప్రాంతాల్లో తనకు అనుకూలమైన వారిని ఏజెంట్లుగా నియమించుకుని వారికి సరఫరా చేస్తున్నాడు. వీటితో పాటు ఖమ్మం జిల్లాలో విజయవాడకు చెందిన వ్యక్తి గుట్కాలు తయారు చేసే పరిశ్రమను నెలకొల్పాడు. అక్కడి నుంచి ఖమ్మం, కృష్ణా, గుంటూరు ప్రాంతాలకు పెద్దఎత్తున గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు. ఖమ్మం, గుంటూరు జిల్లాల నుంచి భారీగా రాత్రి వేళల్లో మినీవ్యాన్‌ల ద్వారా సరకు దిగుమతి చేస్తున్నారు. చిన్న దుకాణాలు, ఇళ్లల్లో నిల్వ చేసి తెల్లవారేలోగా గ్రామీణ ప్రాంతాలకు చేరవేస్తున్నారు. ఇళ్లు అద్దెకు తీసుకుని గుట్కాలు నిల్వ చేస్తున్నారు. వ్యాపారం కోట్లలో సాగుతుండటంతో అధికారులకు లంచాలు ముట్టజెప్పి అమ్మకాలు సాగిస్తున్నారు. కంచికచర్ల కేంద్రంగా వీరులపాడు, నందిగామ, చందర్లపాడు, ఇబ్రహీపట్నం, పెనుగంచిప్రోలు మండలాలతో పాటు తెలంగాణలోని ఎర్రుపాలెం మండలానికి కూడా అక్రమంగా రవాణా జరుగుతోంది.



చేయి తడిపితే కళ్లు మూసుకుంటారు

అరకొర దాడులు చేసి చిల్లర వ్యాపారుల వద్ద సరకు సీజ్ చేయడం మినహా అసలైన తయారీదారులను వదిలివేస్తున్నారు. అధికారులకు పట్టుబడిన వెంటనే రాజకీయ నాయకుల సిఫార్సులపై సరకును తిరిగి అందజేస్తున్నారు. దుకాణాలకు సరకును వేసేవారు దొరికిపోతే.. వారికి బెయిల్ వచ్చేలా వ్యాపారులే దగ్గరుండి చూస్తున్నారు. ఇందుకు అయ్యే ఖర్చును వారే భరిస్తున్నారు. విజయవాడ నుంచి వివిధ ప్రాంతాలకు భారీ ఎత్తున సరకు పార్శిళ్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా పంపిస్తుంటారు. ఇందుకుగాను పార్శిళ్ల సర్వీసుల వారికి రెండు రెట్లు అధికంగా డబ్బు ముట్టజెబుతారు. ఎక్కడైనా పోలీసులు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టుకుంటే.. పార్శిల్ సర్వీసు వారే బాధ్యత తీసుకుంటారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న అధికారుల స్థాయిని బట్టి నెలవారీ ముడుపులు అందుతున్నాయన్న వాదనలు లేకపోలేదు. ఒక్కో స్టేషన్‌కు నెలకు రూ.లక్ష నుంచి రూ.2.5లక్షల వరకు ఇస్తున్నారు. కొంతమంది అధికారులకు అయితే వారు అడిగినంత ఇస్తున్నారు. సర్కిల్ అధికారికి నెలకు రూ.2 లక్షలకు పైగా ముడుపులు అందుతున్నాయి. ఇటీవల గుడివాడలో రెండు దఫాలు అధికారులు దాడులు చేసి సరకును స్వాధీనం చేసుకున్నారు. నందిగామలో ఇటీవల కేవలం కిందిస్థాయి వారినే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు. కంచికచర్లలో గతేడాది డిసెంబర్‌లో సుమారు రూ.15 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లను పోలీసులు, విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాడులు నిర్వహించిన మురుసటి రోజు నుంచే యధావిధిగా గుట్కా విక్రయాలు జరుగుతున్నాయి. తర్వాత దాడులు లేకపోవడంతో గుట్కా వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. విజయవాడ నగర శివార్లలోని అజిత్‌సింగ్‌నగర్‌లో ఇటీవల రూ.7లక్షల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. మచిలీపట్నంలో గుట్కా వ్యాపారంలో తలపండిన ఓ వ్యక్తి నుంచి రూ.30లక్షల విలువైన ప్యాకెట్లను సీజ్ చేశారు. ఈ వ్యక్తిని కలెక్టర్ లక్ష్మీకాంతం జిల్లా బహిష్కరణ చేశారు. ఇదే విధంగా అన్నిచోట్లా కఠినవైఖరి అవలంబించాల్సి ఉంది.

చాటు మాటుగా సరఫరా

రెండు జిల్లాల్లో గుట్కాలను మార్కెట్‌లో సరఫరా చేసేందుకు భారీగా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఏజెంట్ల నుంచి గుట్టుచప్పుడు కాకుండా నిత్యవసర వస్తువుల మాదిరిగా ఆటోల్లో తరలిస్తున్నారు. ఈ వ్యాపారంలో నాలుగు రెట్లు లాభం ఉండటమే కారణం. అధికారులకు పట్టుబడినప్పటికీ తిరిగి ఇదే వ్యాపారంపైనే దృష్టి సారిస్తున్నారు. సరకు సరఫరా కోసం ఏజెంట్లు పనికిరాని ద్విచక్ర వాహనాలను సమకూర్చుకుంటున్నారు. వీటిని తమ వద్ద పని చేసే వారికి ఇస్తున్నారు. వారు వీటిపై ప్యాకెట్లను సంచుల్లో సిగరెట్లు, వక్కపొడి, తదితర సరకులతో కలిపి కిళ్లీ బంకులు, దుకాణాలకు చేరవేస్తుంటారు. కొన్నిచోట్ల సైకిళ్లపై సరకులతో పాటు వేస్తుంటారు. ఈ ప్యాకెట్లపై ఎక్కడా ధర కానీ, తయారీదారు పేరు కానీ ఉండదు. వీటిపై ఆహార తనిఖీ అధికారుల నిఘా కొరవడింది. ఎక్కడా ధర లేకపోవడంతో వారు చెప్పింది ఇచ్చుకోవాల్సిందే. ఒక్కో ప్యాకెట్ ఆరేడు నెలల క్రితం వరకు రూ.3 నుంచి రూ.5 వరకు అమ్మేవారు. ఇటీవల నిర్బంధం ఎక్కువైందంటూ ఏకంగా రూ. పది నుంచి బ్రాండ్‌ను బట్టి రూ.20 వరకు నిర్ణయిస్తున్నారు.

జాతీయ రహదారిపై ఆడిట్ ప్రారంభం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ప్రాంతంలో బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రోడ్డు ఆడిట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సరిహద్దు గరికపాడు నుంచి ఇబ్రహీంపట్నం వరకు దీనిని చేపట్టారు. దీనిలో రవాణా శాఖ ఉప కమిషనర్ మీరాప్రసాద్ పాల్గొన్నారు. ఈ ఆడిట్ ద్వారా ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నియమ నిబంధలకు అనుగుణంగా జాతీయ రహదారి నిర్మాణ తీరు, భద్రతపై చేపట్టే సవరణలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఉప కమిషనర్ తెలిపారు. నెల రోజుల పాటు ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. రహదారి భద్రతే ప్రధాన ధ్యేయమని దానికి అనుగుణంగానే నివేదిక ఇస్తామని తెలిపారు. దీనిలో విద్యార్థులు, రవాణా, పోలీసు శాఖ, జాతీయ రహదారి ఉద్యోగులు భాగస్వాములవుతారన్నారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. మద్యం తాగి, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అమృత సాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న రవాణా శాఖ ఉప కమిషనర్ మీరాప్రసాద్



డీజీపీ నూతన కార్యాలయం వద్ద గుంటూరు కలెక్టర్ శశిధర్, హోమ్‌మంత్రి చిన్నరాజప్ప, మంత్రులు పితాని, ఆనందబాబు, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, తెదేపా ఇన్‌ఛార్జీ చిరంజీవి

గుంటూరు జిల్లా అధికార యంత్రాంగానికి ప్రశంసలు

వినుకొండ మండలం ఉమ్మడివరంలో బోరు బావిలో పడిన చిన్నారిని కాపాడిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. బాలుని కాపాడే విషయంలో అధికారులు స్పందించిన తీరు అద్భుతమని తెలిపారు. ఎస్పీ, కలెక్టర్ సంఘటనా ప్రదేశానికి చేరుకుని ఎన్‌డీఆర్‌ఎఫ్ బలగాలను వెంటనే రప్పించారని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, 11గంటల పాటు శ్రమించి బాలుడిని సురక్షితంగా బయటకు తీయగలగడం ఆనందంగా ఉందన్నారు. పోలీసు, ప్రభుత్వం అనుకుంటే ఏదైనా చేయగలుగుతుందని నిరూపించారని అభినందించారు.

ఇది నందనవనం

డీజీపీ భవనానికి కితాబు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఏడాదిలోపు నిర్మించిన డీజీపీ కార్యాలయం నందనవనాన్ని తలపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతిలోని రాష్ట్ర డీజీపీ కార్యాలయ నూతన భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించి, గంటన్నర పాటు భవనంలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డీజీపీ నండూరి సాంబశివరావు శాంతిభద్రతల నిర్వహణకు వినియోగించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన పరికరాలు, సామగ్రిని ముఖ్యమంత్రికి వీడియో రూపంలో చూపారు. ఆక్టోపస్ సమకూర్చుకున్న అత్యాధునిక ఆయుధాలను సీఎం పరిశీలించారు. అనంతరం ఆక్టోపస్ ప్రదర్శించిన విన్యాసాలను ముఖ్యమంత్రి, సభాపతి కోడెల, మంత్రులు జవహార్, పుల్లారావు, ఆనందబాబు, మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపునేని రాజకుమారి, గుంటూరు జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి, కలెక్టర్ శశిధర్, పోలీసు అధికారులు తిలకించారు. తదుపరి ముఖ్యమంత్రి పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఆక్టోపస్ జవాన్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. మధ్యాహ్నం 12:11 గంటలకు డీజీపీ కార్యాలయం వద్దకు చేరుకున్న సీఎం మూడుగంటల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఆక్టోపస్ జవాన్లు

అధికారులకు ప్రశంసా పత్రాల పంపిణీ

భవన నిర్మాణంలో పనిచేసిన అధికారులకు ముఖ్యమంత్రి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఈఈ పీకే ఎస్ఎన్ మూర్తి, డీఈ విద్యాసాగర్, క్వాలిటీ కంట్రోల్ అధికారి పాండురంగారావుతో పాటు ఆక్టోపస్‌లో ప్రతిభ చూపిన జవాన్లు వీటిని అందుకున్న వారిలో ఉన్నారు.

పర్యటన విశేషాలు

డీజీపీ కార్యాలయం 11:45 గంటలకు ప్రారంభమని ప్రకటించినా, సీఎం 12:12కి చేరుకున్నారు.

ముఖ్యమంత్రితో పాటు ఆయన కారులో మంత్రులు నారాయణ, కామినేని శ్రీనివాస్ వచ్చారు.

డీజీపీ నూతన కార్యాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి డీజీపీ నండూరి సాంబశివరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

డీజీపీ కార్యాలయం శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి భవనంలోకి వెళ్లగానే, మంత్రులు నారాయణ, కామినేని శ్రీనివాస్ తిరిగి వెళ్లిపోయారు.

గంటన్నరపాటు ముఖ్యమంత్రి నూతన డీజీపీ కార్యాలయాన్ని పరిశీలించారు.

శిశుసంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత కార్యక్రమం పూర్తయిన తర్వాత చేరుకొని, డీజీపీని కలసి మాట్లాడారు.

భోజనాలు ఏర్పాటు చేసినా, మూడుగంటల వరకు సిబ్బందికి పెట్టకపోవడంతో కొంతమేరకు ఇబ్బంది కలిగింది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి శాలువాతో సత్కరించారు.

28 నుంచి విజయవాడలో అమిత్‌షా పర్యటన

మల్లికార్జునపేట,(గుంటూరు): భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో పర్యటిస్తారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం అరండల్‌పేటలోని పార్టీ నగర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన చేపడుతున్నారన్నారు. 28న ఓబీసీ సమావేశం విజయవాడలో జరగనుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ప్రపంచ దేశాల్లో మన దేశాన్ని ముందుకు తీసుకెళతారని అన్నారు. 2022వ సంవత్సరానికి నవభారత నిర్మాణం భాజపాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. త్వరలో రైతుమిత్ర పేరిట మండలాల్లో రైతులకు ట్రాక్టర్లను ఇవ్వనున్నారని తెలిపారు. సమావేశంలో నగర అధ్యక్షులు అమ్మిశెట్టి ఆంజనేయులు, ఓబీసీ నగర అధ్యక్షులు కస్తూరి సైదులు, భాజపా నగర ఉపాధ్యక్షులు అప్పిశెట్టి రంగారావు, వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

18లోగా ఇగ్నో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో 2017 జులై సెమిస్టర్‌లో చేరేందుకు ఈ నెల 18వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ సంచాలకుడు దోనేపూడి రామాంజనేయశర్మ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు డిప్లమా, డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలకు దరఖాస్తు చేయవచ్చని సూచించారు. రిజర్వేషన్ కేటగిరికి చెందిన విద్యార్థులు బీఏ, బీకాం, బీసీఏ, బీటీఎస్, బీఎస్‌డబ్ల్యూ, బీఎస్‌సీ కోర్సులకు, అన్ని డిప్లమా కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. వ్యవసాయ కోర్సులకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, పట్టణాల్లో ఉంటూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న విద్యార్థులు తగిన నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత పరీక్షల తుది ఫలితాల కోసం ఎదురు చూసే విద్యార్థులు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని, అయితే 2017 సెప్టెంబరు 30వ తేదీ లోపు ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు. ఒకవేళ ఆ సమయానికి ధ్రువపత్రాలు సమర్పించలేకపోతే ప్రవేశం రద్దు చేయడంతో పాటుగా ఫీజులో 75 శాతం మాత్రమే తిరిగి ఇస్తామని చెప్పారు. వివరాలకు విజయవాడ కొత్తపేటలోని హిందూ హైస్కూల్లో ఉన్న ఇగ్నో కేంద్రంలో గానీ, 0866-2565253, 2565959, 9441929218 నెంబర్లలో కానీ సంప్రదించాలని ఆయన కోరారు.



రెండు రాష్ట్రాలు.. నాలుగు బృందాలు



పోలీసుల పటిష్ఠ నిఘా మిగిలిన నలుగురి కోసం గాలింపు

కొనసాగుతున్న బంగారం దోపిడీ కేసు దర్యాప్తు

ఈనాడు – అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగారం దోపిడీ కేసులో దర్యాప్తు చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే ఏడుగురు నిందితులను అరెస్టు చేయగలిగారు. ఇక మిగిలిన కీలకమైన నలుగురి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. పలు బృందాలతో రెండు రాష్ట్రాల్లో అన్వేషిస్తున్నారు. వీరిని కూడా వీలైనంత అరెస్టు చేసి కేసును త్వరగా ముగించాలని నగర పోలీసులు అడుగులు వేస్తున్నారు. గత నెల 11వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో విజయవాడలోని గోపాల్‌రెడ్డి రోడ్డులోని శంకర్ మన్నా బంగారం కార్ఖానాలోకి చొరబడి తుపాకులు, కత్తులు చూపించి దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలు, రూ. 2.5 లక్షల నగదు, అక్కడ పని చేసే వారి నుంచి 3 సెల్‌ఫోన్లను తీసుకెళ్లారు. ఈ ఘటన రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. పైగా ప్రముఖులు నివసించే ప్రాంతానికి అత్యంత దగ్గరగా ఉండడంతో పాటు రాజధాని విజయవాడ నడిబొడ్డున అత్యంత రద్దీగా రోడ్డులో జరగడంతో సంచలనం సృష్టించింది. నగరవాసులు ఈ ఉదంతంతో ఉలిక్కిపడ్డారు. దీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నగర పోలీసులు వెంటనే 102 మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దించారు. అంతర్రాష్ట్ర ముఠా పనిగా తేల్చి వివిధ రాష్ట్రాలకు బృందాలను పంపించారు. వీరి కృషి ఫలించి కేవలం 12 రోజుల్లోనే ఏడుగురు నిందితులను అరెస్టు చేయగలిగారు. వీరి నుంచి 4.025 కిలోల బంగారు ఆభరణాలు, ఓ రివాల్వర్, రెండు పిస్టళ్లు, 3 కత్తులు, 5 మొబైళ్లు, 17 రౌండ్ల బుల్లెట్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకుని తిరుగుతున్న మిగిలిన వారిని కూడా పట్టుకుంటే కేసు ఓ కొలిక్కి వస్తుంది. వేగంగా స్పందించిన పోలీసు బృందాలకు నగర కమిషనర్ సవాంగ్ ప్రత్యేకంగా నగదు పురస్కారాలను ఇటీవల అందించారు.

ముంబైలో నగర పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసే సందర్భంలో ముంబైకి చెందిన సోను, యూపీకి చెందిన అవినాష్, లఖాన్ సింగ్, పప్పు అనే నలుగురు లేరు. అక్కడికి రావాల్సి ఉంది. ఏడుగురి అరెస్టుతో వీరంతా అప్రమత్తమై పారిపోయారు. ఇక అప్పటి నుంచి ఈ నలుగురి కోసం ముమ్మరంగా అన్వేషిస్తున్నా దొరకడం లేదు. పలుసార్లు దొరికినట్లే దొరికి త్రుటిలో తప్పించుకున్నారు. వీరి కోసం అక్కడి పోలీసులు కూడా గాలిస్తున్నారు. వీరి వద్ద రూ. 2.5 లక్షల నగదు, దాదాపు కిలో బంగారం ఉంది. నాలుగు ప్రత్యేక బృందాలు ముంబై, యూపీలో తీవ్రంగా వెతుకుతున్నారు. పోలీసులు ప్రధానంగా వారి ఫోన్లపై నిఘా పెట్టారు. వీటి ఆధారంగా సమాచారాన్ని క్షేత్రస్థాయిలో తిరుగుతున్న బృందాలకు చేరవేస్తున్నారు. పోలీసుల అన్వేషణను పసిగట్టిన వీరంతా తమ సెల్‌ఫోన్లను స్విచాఫ్ చేశారు. దీంతో అప్పటి నుంచి వీరి జాడ కనిపెట్టడం కష్టంగా మారింది. ఇటీవలి వరకు పప్పు అనే నిందితుడు ఉత్తరప్రదేశ్‌లో నేపాల్‌కు సమీపంలో తిరుగుతున్నట్లు పసిగట్టారు. అయితే బృందాలు అక్కడికి వెళ్లేసరికే మాయమవుతున్నారు. దీంతో స్థానిక పోలీసుల సహాయాన్ని తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. నిందితులతో సన్నిహిత సంబంధాలు ఉన్న వారి ఫోన్లపై కూడా నిఘా పెట్టారు. వీరంతా ఎక్కడికక్కడ చెల్లాచెదురయ్యారు. దీనికి తోడు సెల్‌ఫోన్లను కూడా వాడకుండా పోలీసులకు సవాల్ విసురుతున్నారు.

ఈ ఘటనలో మొత్తం 11 మంది పాల్గొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగిన పోలీసులు యూపీ, ముంబై, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, తదితర రాష్ట్రాల్లో నిందితులను నీడలా వెంటాడి చివరకు తమిళనాడుకు చెందిన ఒకరిని, ముంబైకి చెందిన ముగ్గురు, యూపీకి చెందిన ఒకరిని, పశ్చిమ బంగకు చెందిన ఇద్దరిని అరెస్టు చేయగలిగారు. ఫోన్లను వినియోగించడంతో కదలికల గురించి పోలీసులు ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. దీంతో వారి కంటే ముందుగానే వెళ్లేవారు. వీరంతా నిరంతరం ప్రయాణిస్తూ వివిధ ప్రాంతాలను మారుస్తుండడం పోలీసులకు అనుకూలంగా మారింది. వీరంతా ఒకరికొకరు ఫోన్లలో సంభాషించుకుంటూ ఓ చోట కలుసుకునే ప్రయత్నంలో దొరికిపోయారు. వీరిది పోలీసు కస్టడీ ముగియడంతో జుడీషియల్ కస్టడీకి అప్పగించారు. వీరంతా కరుడుగట్టిన నేరస్థులు. ఒక్కొక్కరిపై అత్యాచారం, హత్యలు, తదితర కేసులు వివిధ రాష్ట్రాల్లో భారీగా నమోదై ఉన్నాయి. పాత కేసుల విచారణ నిమిత్తం వీరిలో ఇద్దరిని పీటీ వారెంట్‌పై యూపీ పోలీసులు తీసుకెళ్లనున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మినీ ట్రక్కు

12 మందికి గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన మినీ ట్రక్కు

పెదరావూరు(గ్రామీణ తెనాలి), న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని మినీ ట్రక్కు ఢీకొనటంతో 12 మంది కూలీలు గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తెనాలి-చందోలు రహదారిలో జగ్గడి గుంటపాలెం-పెదరావూరు మధ్య ప్రమాదం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ప్రతి ఏటా ప్రకాశం జిల్లా నుంచి కూలీలు డెల్టాలో వరి నాట్లకు వస్తుంటారు. అలా మంగళవారం మధ్యాహ్నం కొందరు కూలీలు మినీ ట్రక్కు మాట్లాడుకొని వరినాట్ల పనుల కోసం వారి సొంత గ్రామాల నుంచి చుండూరు మండలం పెదగాదెలవర్రు బయలుదేరారు. కొందరు కూలీలు క్యాబిన్లో కూర్చోగా మిగిలిన వారంతా ట్రక్కులో ఉన్నారు. గుంటూరు దాటాక అందరూ నిద్రలోకి జారుకున్నారు. బుధవారం తెల్లవారుజామున తెనాలి దాటాక పెదరావూరు వంతెన సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని ట్రక్కు బలంగా ఢీకొంది. దీంతో ట్రక్కు క్యాబిన్ నుజ్జునుజ్జయ్యింది. వాహనంలో ఉన్న కూలీలు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల ఆర్తనాదాలతో సమీపంలోని నివాసగృహాల వారు రహదారిపైకి వచ్చారు. ప్రమాదంలో గాయాలపాలైన వారిని వైద్యశాలకు తరలించే ప్రయత్నం చేశారు. మూడునెలల కిందట వివాహం చేసుకున్న మల్లంపేటకు చెందిన సాగర్‌బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతనిని 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో మినీ ట్రక్కులో 23 మంది ఉన్నట్లు సమాచారం. కాంటి తిరుపతయ్య(కట్టకిందపల్లె), రాశెట్టి ఆశీర్వాదం, వెంకటమ్మ దంపతులు(కొచ్చర్లపాడు), పెరికి పాములమ్మ, వినుకొండ లక్ష్మమ్మ(కొచ్చర్లకొండ), గోన శౌరమ్మ(వల్లభనేనిపల్లె)లకు గాయాలయ్యాయి. వీరందరూ తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కలవాయి నాగరాజు, ఆర్లగడ్డ పెద పిచ్చయ్య, చీకటి వెంకటరమణ(బసివిరెడ్డిపల్లి) కారె వెలుగొండమ్మ(కట్టకింద పల్లె)లతోపాటు మరొకరికి చిన్నపాటి దెబ్బలు తగిలాయి. ట్రక్కు డ్రైవర్‌కి తోడుగా వచ్చిన అతని స్నేహితుడికి(పేరు తెలియదు) గాయాలు అవడంతో గుంటూరు తరలించారు. ట్రక్కు డ్రైవర్ కోటేశ్వరరావుని తెనాలి తాలూకా పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. తెనాలి తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





చికిత్స పొందుతున్న పెరికి పాములమ్మ, వినుకొండ లక్ష్మమ్మ



సీట్లోనే ప్రాణాలు కోల్పోయిన మృతుడు

బస్సులో గుర్తుతెలియని వ్యక్తి గుండెపోటుతో మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులో గుర్తుతెలియని గుండెపోటుకు గురై బుధవారం మృతిచెందాడు. వయసు 60 ఏళ్లు ఉంటుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం నగరం నుంచి గుడివాడ వెళ్తున్న తెలుగు వెలుగు బస్సు బెంజిసర్కిల్ వద్దకు ఆ వ్యక్తి బస్సు ఎక్కాడు. అతడు మానికొండ వరకు టిక్కెట్ తీసుకున్నాడు. బస్సు తాడిగడప సెంటర్ వద్దకు వచ్చేసరికి ఇతను ఉన్నట్లుండి ఒక్కసారిగా పక్కసీట్లోకి కుప్పకూలి పడిపోయాడు. ప్రయాణికులు వెంటనే మహిళా కండక్టరు గుజ్జర్ల రాజకుమారికి తెలిపారు. ఆమె వచ్చి పరిశీలించగా అప్పటికే అపస్మారకస్థితిలోకి వెళ్లి పోయాడు. 108 సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. డ్రైవర్ సానా పవన్‌కుమార్ బస్సును పోరంకిలో నిలిపివేసి పెనమలూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని జేబులో మందుబిళ్లలు, సిగరెట్ ప్యాకెట్ ఉన్నాయి. ఇంతకు మించి ఆధారాలేవీ లభ్యం కాలేదు. మృతుడు మానికొండ వరకు టికెట్ తీసుకోవడంతో ఇతను మానికొండ వాసిగా పోలీసులు భావించి ఓ బృందాన్ని అక్కడకు పంపగా ఇతని వివరాలు ఏమీ లభ్యం కాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమరావతిలో ఇద్దరి దారుణ హత్య!

నరకుళ్లపాడు వాగు సమీపంలో విగత జీవులైన వివాహిత, బాలిక



మృతులు లక్ష్మి, ఫణి

అమరావతి, న్యూస్‌టుడే: ఓ వివాహిత, బాలిక దారుణ హత్యకు గురైన సంఘటన అమరావతిలో బుధవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నరకుళ్లపాడు వాగు(మేళ్ల వాగు) సమీపంలోని రహదారి చప్టాకు పడమర, తూర్పు భాగాల్లో వివాహిత, బాలిక విగత జీవులై పడి ఉండగా అక్కడి నీళ్ల గుంటల్లో చేపల పట్టుకునేందుకు వెళ్లిన జాలర్లు అది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతులు అమరావతికి చెందిన మస్కా లక్ష్మి(24), బత్తుల ఫణి(15)గా పోలీసులు గుర్తించారు. వీరిలో లక్ష్మి వివాహిత. ఈమెకు ఐదేళ్ల కుమార్తె ఉంది. లక్ష్మికి గుంటూరుకు చెందిన లోకేశ్వరరావుతో ఎనిమిదేళ్ల కిందట వివాహమవగా, మనస్పర్థల కారణంగా విడిపోయి తన వద్దే ఉంటున్నట్లు ఆమె తండ్రి తుడుం కృష్ణ తెలిపారు. దారుణం ఎలా జరిగిందో తనకు తెలియదని వాపోయాడు. 20 ఏళ్ల కిందట భర్తతో విడిపోయి, కుమార్తె, కొడుకుతో కలిసి అమరావతిలోని చెంచుకాలనీ సమీపంలో నివాసం ఉంటున్నట్లు మృతురాలు ఫణి తల్లి సరోజిని తెలిపారు. సంఘటనపై సీఐ టి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక 30పడకల ఆసుపత్రికి తరలించారు. మృతులిద్దరికీ తలలపై గాయాలున్నట్టు గుర్తించామని, పోస్టుమార్టంలో మిగిలిన విషయాలు తేటతెల్లమవుతాయని వారు వివరించారు. తుళ్లూరు ఏఎస్పీ విక్రాంత్ పాటిల్ సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాలను పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

ప్రణాళిక ప్రకారమే ప్రాణాలు తీశారా?.. అమరావతిలో బుధవారం వెలుగు చూసిన జంట హత్యలు ప్రణాళికా ప్రకారమే జరిగి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. మృతుల్లో వివాహిత లక్ష్మి కొంతకాలంగా గోపాల్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం నెరపుతోందని, ఇటీవల వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో కృష్ణాష్టమి రోజున గొడవపడ్డారని పోలీసులకు ప్రాథమికంగా సమాచారం అందినట్టు తెలిసింది. బాలిక ఫణికి సైతం మరో యువకుడితో స్నేహం ఉందని, ఈ నేపథ్యంలో అతడిని పెళ్లి చేసుకోవాల్సిందిగా ఆమె ఒత్తిడి చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే మృతురాళ్లిద్దరితోపాటు, వారి పరిచయస్థులిద్దరికీ కూడా స్నేహసంబంధాలుండటంతో వీరిని వదిలించుకునేందుకు వ్యూహాత్మకంగా ఊరి బయటకు తీసుకెళ్లి హత్యచేసి నీళ్లలో పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. సంఘటనపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల వివరాలను, సంఘటన పూర్వాపరాలను రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు.

ఉలిక్కిపడ్డ అమరావతి.. అమరావతికి కూతవేటు దూరంలోని నరకుళ్లపాడు వాగు వద్ద ఇద్దరు హత్యకు గురైన సంఘటన స్థానికులను ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం చేసేవారు ఈ ప్రదేశం వరకు వచ్చిపోతుంటారు. గుంటూరు అమరావతిల మధ్య తిరిగే వాహనాలతో రేయింబవళ్లు ఈ మార్గం రద్దీగా ఉంటుంది. అటువంటి చోట ఇద్దరిని దారుణంగా హతమార్చి చప్టాకు రెండు వైపులా పడేయడంపై ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు.

ఆక్వా అనుమతులకు.. జోన్లుగా భూముల విభజన

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆక్వా రంగ అనుమతుల కోసం భూములను నాలుగు జోన్లుగా విభజించాలని సంబంధిత అధికారులను కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. భూసారాన్ని ఆధారం చేసుకుని వ్యవసాయానికి పనికి రాని భూములు, పల్లపు, చౌడు, ఉప్పు నీటి భూములుగా మొత్తం నాలుగు జోన్లుగా గుర్తించి నివేదించాలని సూచించారు. ఉప్పునీటి, మంచినీటి ఆక్వా సాగుతో పాటు, పంటలు పండే వ్యవసాయ భూముల వివరాలను నివేదించాలన్నారు. చేపల, రొయ్యల సాగులో నిషేధిత మందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి అనుకూలమైన ఉత్పత్తులను సాధించేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో ఆక్వా జోన్లు, నిషేధిత మందులు, అనుమతుల పెండింగు తదితరాలపై బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. జిల్లా నుంచి రెండేళ్ల కాలంలో రూ.11 వేల కోట్ల ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసి స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతానికి పైగా వృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ఏటా ఆక్వా రంగంలో 20 శాతం స్థిరమైన వృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జోన్ల నివేదిక ఆధారంగా వెంటనే ఆక్వా రంగ అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆక్వా రంగ ప్రాంతాల్లో విద్యుత్తు, రహదార్లు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. చేపల, రొయ్యల సాగులో ప్రమాణాలకు మించి యాంటీ బయాటిక్స్ మందులను వినియోగించడం వల్ల అంతర్జాతీయ ఎగుమతుల్లో ఉత్పత్తులను నిరాకరించే ప్రమాదం ఉందన్నారు. ఈ క్రమంలో నిషేధిత మందుల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను నిర్ధరించే ప్రయోగశాలలను మరిన్ని పెంచాలన్నారు. సూక్ష్మ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచాలని కలెక్టరు సూచించారు. జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ ఆక్వా రంగంలో జిల్లా గణనీయమైన ప్రగతి సాధిస్తున్న క్రమంలో మంచి ప్రమాణాలు కలిగిన ఉత్పత్తుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, మత్స్య శాఖ జేడీ యాకూబ్ బాషా, డీడీ శ్రీహరి, ఏడీ సురేష్, రాష్ట్ర మత్స్య శాఖ సలహాదారు ఎం.సీతారామరాజు, ఆక్వా రైతు సత్యనారాయణ, పర్యావరణ వేత్త జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఆక్వా రంగ అనుమతుల జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

ప్రత్యేకాధిరుల పల్లె నిద్ర తప్పనిసరి :కలెక్టరు మండలాల ప్రత్యేకాధికారులు తప్పనిసరిగా పల్లె నిద్ర చేయాలని కలెక్టరు ఆదేశించారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి నిర్వహించిన దూర, దృశ్య, శ్రవణ సదస్సులో కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి అధికారి పల్లె నిద్ర చేయాల్సిందేనన్నారు. పల్లె నిద్రను కేవలం నామమాత్రంగా కాకుండా ప్రభుత్వ పథకాల అమలు తదితరాలపై గ్రామాల్లో చర్చించాల్సి ఉందన్నారు. ప్రత్యేకాధికారులు తాము చేసిన పల్లె నిద్ర అంశాల పూర్తి నివేదికను అందజేయాలన్నారు. జిల్లాలో పంటల సాగు నిమిత్తం కాల్వల ఆయకట్టు చివరి భూములకు నీరందేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ-పోస్ విధానంలోనే ఎరువులను పంపిణీ చేయాలన్నారు. ఇసుక రవాణా ధర, మద్యం బెల్టు దుకాణాలపై అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 93 వేల మంది కూలీలను పనులను కల్పిస్తూ జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్టు చెప్పారు. జిల్లాలో తట్టు, రూబెల్లా వ్యాక్సినేషను ప్రక్రియ నిరాశజనకంగా ఉందని దీన్ని వేగవంతం చేయాలన్నారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం జిల్లాలో ప్రతి నియోజవర్గానికి 25 ఎకరాల భూసేకరణ చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్లకు సూచించారు. మీఇంటికి. మీ భూమి కార్యక్రమంలో ఇప్పటికి 22 వేల అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉల్లి ధరలను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అధికారులకు కలెక్టరు సూచించారు.

జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు: కలెక్టరు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: వస్తు సేవల పన్ను (జీఎస్టీ)పై ప్రజలకు, వ్యాపారస్తులకు అనేక సందేహాలు ఉన్నాయని, ఈక్రమంలో వీరికి వివరాలను తెలియజేసేలా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ, జీఎస్టీ వల్ల చిన్న తరహా వ్యాపారులకు నష్టం వస్తోందని ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో తెల్లరేషను కార్డులు కలిగిన 12 లక్షల మందికి, ఏడు లక్షల మంది ఉపాధి కూలీలకు జీఎస్టీపై అవగాహన కలిగేలా 20 లక్షల కరపత్రాలను ముద్రించి పంపిణీ చేయాలన్నారు. జీఎస్టీపై వినియోగదారులు, వ్యాపారుల్లో ఉన్న అపోహలను తొలగించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల జాయింటు కమిషనర్లు వై.కిరణ్‌కుమార్, వి.రఘునాథ్, వివిధ వ్యాపార రంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొల్లేరులో పర్యావరణానికి హాని కలిగిస్తే కఠిన చర్యలు

కొల్లేరు సరస్సు, అభయారణ్యంలో చేపల సాగు, పర్యావరణానికి హాని కలిగించే చట్టవ్యతిరేక చర్యలపై కఠినంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. కొల్లేరులో అనధికారిక చెరువుల తవ్వకాలపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో నగరంలోని తమ విడిది కార్యాలయంలో అటవీ శాఖ, వైల్డ్ లైఫ్, రెవెన్యూ, పోలీసు అధికారులతో బుధవారం కలెక్టరు సమావేశాన్ని నిర్వహించారు. కొల్లేరు సరస్సుకు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, దీనిపై ఫిర్యాదులు వస్తే అధికారులు సమన్వయంగా వ్యవహరించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.



జ్యోతి ప్రకాశనం చేస్తున్న డాక్టర్ జి.సమరం

విపత్తు నిర్వహణపై అవగాహన

పటమట, న్యూస్‌టుడే: విపత్తు నిర్వహణపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీస్, కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మారిస్ స్టెల్లా కళాశాలలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ సమరం జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. విపత్తులు సంభవించినప్పుడు కలిగే నష్టాలు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ స్లీవాతుమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మారిస్ స్టెల్లా కళాశాల శిక్షణ సమన్వయకర్త డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ శిక్షణ ద్వారా విద్యార్థులు పలు అంశాలపై జ్ఞానాన్ని పెంచుకొని, కళాశాల ద్వారా సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రీజనల్ రిసోర్స్ కో-ఆర్డినేటర్ టి.అన్నమ్మ, రెడ్‌క్రాస్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

శ్రీవారికి 10 టన్నుల కూరగాయల వితరణ

పటమట, న్యూస్‌టుడే: ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థ 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పది టన్నుల కూరగాయలను వితరణ చేశారు. విజయవాడ ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో మండవ కుటుంబరావు ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూర్వ విద్యార్థులు కూరగాయల లారీకి జెండా ఊపి తిరుమలకు పంపించారు. పూర్వ విద్యార్థులు మండవ సాయి, డాక్టర్ లలిత, మండవ మురళీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని ఇటీవల నిర్వహించుకున్నామని, వివిధ ప్రాంతాల్లో, పలు వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా హాజరయ్యారని అన్నారు. ఈ సమావేశంలో సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేయాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. దీనిలో భాగంగా తిరుమల నిత్యాన్న పథకానికి 10 టన్నుల కూరగాయలను పంపిస్తున్నామన్నారు. హిందీ ఉపాధ్యాయులు అలీకు రూ.2 లక్షల సహాయం అందజేయడంతో పాటు ఉయ్యూరులోని శిరీష రీహాబిలిటేషన్ సెంటర్‌కు రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో మండవ కుటుంబరావు, పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ కంఠ, పీవీఆర్‌కే ప్రసాద్, లక్ష్మీ, రమాకాంత, శ్రీనాథ్, రేణుక ప్రసాద్, శ్రీనివాస్, కిరణ్, భాస్కర్, వినోద్, కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి కూరగాయల లారీని ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 78, రిటైల్ ధర - 92, చికెన్ విత్ స్కిన్ -129 చికెన్ స్కిన్‌లెస్ - 152 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 83, 90, 100 చికెన్ విత్ స్కిన్- 160, చికెన్ స్కిన్‌లెస్- 170

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పటమట, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ప్రధాన పరీక్షలు ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు నగరంలో నాలుగు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సూర్యారావుపేట, మాచవరం, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా 144 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేక అంతకు మించి ఎక్కువ మంది జనం గుమ్మికూడరాదని, కర్రలు, ఆయుధాలు, రాళ్లు వంటి వాటిని పట్టుకొని తిరగకూడదని, పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి నెట్ సెంటర్లు కానీ జిరాక్స్ సెంటర్లు కానీ తెరిచి ఉంచకూడదని తెలిపారు.

గన్నవరం

నేడు మీ ఇంటికి - మీ భూమి

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో భాగంగా గురువారం వీరవల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో సినిమాలు

కె.ఎస్.టాకీసు : లై

కృష్ణా : నేనే రాజు, నేనే మంత్రి

రైతుల్లో ఐకమత్యం అవసరం

ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు



శంకుస్థాపన కార్యక్రమంలో పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితరులు

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : రైతుల్లో ఐకమత్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. నున్నలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గిడ్డంగుల భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆయన పాల్గొని భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. రూ.1.05కోట్ల వ్యయంతో. . 1100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రెండు అంతస్తుల భవనం నిర్మించనున్నారు. సొసైటీ నుంచి రూ.48లక్షలు, కేడీసీసీ బ్యాంకు ద్వారా రూ.57లక్షలు రుణం మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇక్కడి సంఘంలో ఉన్న 850 మంది గిడ్డంగుల నిర్మాణంలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. రైతులు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల ఉత్పత్తి సహకార సంఘం అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు అంజనీకుమారి, ఎంపీటీసీ జగన్మోహనరావు, వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కొంపేళ్ల సుబ్రహ్మణ్యం, డీజీఎం ఎన్.రంగబాబు, వైస్ ఛైర్మన్ రాంబాబు, బ్యాంకు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అతుకులు.. గతుకులు.. కుదుపులు

అధ్వానంగా 16వ జాతీయ రహదారి



రహదారి పొడవునా ఇలాంటి గోతులు సర్వసాధారణం



గతకులు, అతుకులతో ఛిద్రమైపోయిందిలా..

చెన్నై-కోల్‌కతా.. 16వ జాతీయ రహదారిపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. విజయవాడ-గుండుగొలను సెక్షను పరిధిలో ఈ మార్గం ఎక్కడ చూసినా గుంతల మయంగా తయారైంది. కొన్ని చోట్లయితే పల్లెల్లో అంతర్గత రహదారుల కంటే దారుణంగా మారింది. వాహనదార్లు గుంతల్లో పడకుండా తప్పించుకునేందుకు విన్యాసాలు చేయాల్సి వస్తోంది. ఒక్కోసారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల గుంతలు పూడ్చేందుకు రహదారి నిర్వహణ గుత్తేదారు చేపట్టిన మరమ్మతులు సక్రమంగా లేకపోవడంతో అనధికార వేగనిరోధకాలు పుట్టుకొచ్చాయి. మరికొన్ని చోట్ల రహదారి ఎంత వెడల్పు ఉంటే అంతమేర ఛిద్రమైపోయింది. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఆత్కూరు, పొట్టిపాడు, కోడూరుపాడు, వీరవల్లి, వేలేరు, బొమ్ములూరు గ్రామాల పరిధిలో ఈ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే కీలక మార్గంలో ఈ తరహా పరిస్థితి నెలల తరబడి కొనసాగుతుండటంపై విమర్శలు వస్తున్నాయి. జాతీయ రహదారుల సంస్థ ఇప్పటికైనా స్పందించి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వాహనదార్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం



మరమ్మతు తర్వాత వేగనిరోధకాల మాదిరిలా తయారైంది



రహదారి ఎంత వెడల్పు ఉంటే అంతా ఇలా గోతులే

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



వాహనదారులకు మిఠాయిలు పంచుతున్న సీఐ సురేష్‌బాబు

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : రహదారి నిబంధనలు పాటించినప్పుడు ప్రమాదాలు దరిచేరవని ట్రాఫిక్ సీఐ సురేష్‌బాబు అన్నారు. పటమట స్టేషన్ పరిధి ఎనికేపాడులో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారులో ప్రయాణించేప్పుడు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనాల చోదకులు శిరస్త్రాణం పెట్టుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. రహదారి నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు వివరించారు. సీటు బెల్టు పెట్టుకుని ప్రయాణిస్తున్న వారికి ఆయన మిఠాయిలు పంచి అభినందించారు. నిబంధనలు పాటించని వారికి గులాబీ పువ్వులు ఇచ్చి ట్రాఫిక్ నింబంధనలు పాటించాలని వినూత్నంగా చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత



నగదు అందజేస్తున్న వెంకయ్యారావు, కొండలరావు

మల్లవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హోదా పొందిన మల్లవల్లి ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి 'వేద' ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతనిచ్చింది. అభివృద్ధి పనుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'వేద' ట్రస్ట్ నిర్వాహకులు వేములపల్లి శ్రీనివాసరావు ఈ మొత్తాన్ని గ్రామ ప్రముఖులు యనమదల వెంకయ్యారావుకు పంపారు. బుధవారం సర్పంచి చాకిరి కొండలరావుతో కలిసి ఈ మొత్తాన్ని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనూ వేద ట్రస్ట్ పాఠశాలకు రూ.10 వేలు సాయంగా అందించింది.

సమష్టిగా పార్టీ అభివృద్ధికి పనిచేయాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే : తెదేపా అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండే రవిబాబు అన్నారు. బుధవారం ఉంగుటూరులో ఆ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యకర్తల సమస్యలపై నాయకులు దృష్టిపెట్టాలని సూచించారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని చెప్పారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుదె ఇందిర, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సంఘం మండల అధ్యక్షుడు గోపి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు రవిబాబు

కౌలు రైతులకు రుణమాఫీ వర్తింపజేయండి

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : జేయల్‌జే గ్రూపుల్లోని కౌలు రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతూ గుడివాడ మండలం మోటూరుకు చెందిన రైతులు రైతుసాధికార సంస్థ వద్ద బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. నిజంగా భూములు సాగుచేసే కౌలుదార్లకు రుణాలివ్వకుండా భూస్వాములకు రుణాలిచ్చి, మాఫీ చేయడం అన్యాయమని జిల్లా కౌలుదార్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.లక్ష్మణస్వామి అన్నారు. కార్యక్రమంలో నాయకులు వాకా రామచంద్రరావు, పంచకర్ల రంగారావు దేవసహాయం పాల్గొన్నారు.

చెక్కభజన గురువు మృతికి సంతాపం



సుబ్బారావు (పాత చిత్రం)

తెంపల్లి(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : వేలాదిమందికి చెక్కభజన నేర్పి గన్నవరం, నూజివీడు ప్రాంతాల్లో గురువుగా పేరుపొందిన చిట్టూరి సుబ్బారావు(92) బుధవారం మృతిచెందారు. తెంపల్లి గ్రామానికి చెందిన ఆయన తన జీవితకాలంలో 30వేల మందికి పైగా చెక్కభజన నేర్పారని కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపారు. గత కొంత కాలంగా వృద్ధాప్య సంబంధ అనారోగ్యాలతో బాధపడుతున్న ఆయన.. బుధవారం ఉదయం మరణించారు. పలువురు శిష్యులు, గ్రామస్థులు వచ్చి నివాళులర్పించారు.

డంపింగ్ యార్డు స్థలం స్వాధీనానికి చర్యలు



వివాదాస్పద స్థలం

కె.సీతారాంపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : కె.సీతారాంపురంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీ ప్రతిపాదించిన స్థలం స్వాధీనానికి రంగం సిద్ధమైంది. ప్రధాన రహదారికి సమీపంలో సర్వే సంఖ్య 465/2లో దాదాపు అరెకరం వరకు ఉన్న పోరంబోకు స్థలంలో 15 సెంట్లను ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రానికి కేటాయించాలని పంచాయతీ తీర్మానించింది. ఇది ఆక్రమణలో ఉండటంతో అధికారులు, నాయకులు ఆక్రమణదార్లతో చర్చలు సాగించారు. స్థలం ఇచ్చేందుకు వారు ససేమిరా అనడంతో వ్యవహారం వివాదానికి దారి తీసింది. ఆపై ఆక్రమణదార్లు న్యాయస్థానానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో స్థలాన్ని సర్వే చేసి, ప్రభుత్వానికి సంబంధించిన స్థలం ఉంటే నిబంధనల ప్రకారం పంచాయతీకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సర్వే చేపట్టి ప్రభుత్వ స్థలంగా నిర్ధరించిన రెవెన్యూ అధికారులు, ఈ నెల 18న స్థలంలో ఆక్రమణలు తొలగించి, తదుపరి పంచాయతీకి అప్పగించేందుకు వీలుగా కార్యాచరణకు సిద్ధమయ్యారు. 144 సెక్షన్ నోటీసులు జారీ చేసి స్థల స్వాధీన ప్రక్రియ చేపట్టనున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ఆక్రమణదార్లు పేదలు కారని, వారందరికీ నివాసాలు ఉండటంతో పాటు, పదెకరాలు వరకు పొలం ఉందని, పైగా తామే కేవలం 15 సెంట్లు తీసుకుంటామని చెబితే అడ్డం తిరిగి, దీనిని రాజకీయ సమస్యగా మార్చారని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం తప్ప ఇతర అవసరాల కోసం తీసుకోవడంలేదనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని పేర్కొన్నారు.

గన్నవరం

విద్యార్థికి ఆర్థిక సాయం

రంగన్నగూడెం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం): పేద విద్యార్థులకు తనవంతుగా ఆర్థిక తోడ్పాటునందించేందుకు రంగన్నగూడెం గ్రామాభివృద్ధి సంఘం(ఆర్ఆర్‌డీఎస్) ముందుకు వచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇలపర్తి ప్రసాద్ అనే ఇంటర్ విద్యార్థికి రూ. అయిదు వేలు ఆర్థిక సాయమందించింది. ప్రతినిధులు ఆళ్ల గోపాలకృష్ణ, తుమ్మల దశరథరామయ్య, మైనేని గోపాలరావు, సర్పంచి నత్తా ప్రసన్నరావు ఈ మొత్తాన్ని అందజేశారు.

బేస్‌బాల్ పోటీలకు 'వేలేరు' విద్యార్థులు

వేలేరు (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం): ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు వేలేరు జడ్పీ ఉన్నత పాఠశాలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 11న నిడమానూరులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పదో తరగతి విద్యార్థులు నక్కా శ్రీనివాసరావు, కృష్ణవరపు వెంకటేశ్వరమ్మ, తొమ్మిదో తరగతి విద్యార్థులు వీరవల్లి శివపార్వతి, జరపల శ్రీదేవిలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో వీరికి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచి బాణావతుల కుమారి, ఉపసర్పంచి అవిర్నేని భవానీశంకర్, గ్రామ, పాఠశాల, విద్యా కమిటీ ఛైర్మన్లు వేములపల్లి శ్రీనివాసరావు, పాతూరి కొండలరావు, పోలగాని నాగరాజు, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్‌లు రాష్ట్రపోటీలకు వెళుతున్న విద్యార్థుల్ని, వారికి శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు పామర్తి వెంకటేశ్వరరావుని అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, నాయకులు

మహిళల నిరసనలో ఉద్రిక్తత

ప్రసాదంపాడు (విజయవాడ గ్రామీణం): ప్రసాదంపాడు దళితవాడలోని బార్‌ను తొలగించాలని గత యాభై రోజులుగా మహిళలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. నిరసనలో భాగంగా బుధవారం ఉద్రిక్తతకు దారితీసింది. అభ్యుదయ మహిళా మండలి సభ్యురాలు స్వర్ణకుమారి మాట్లాడుతూ.. నిరసన చేస్తున్న మహిళలపై ఓ రౌడీషీటర్ సుమారు 30 మందితో దురుసుగా ప్రవర్తించి బార్‌లోకి ప్రవేశించాడని తెలిపారు. మహిళా మండలి కార్యకర్తలు ఎక్సైజ్ శాఖ అధికారులకు, స్థానిక పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చారు. దీంతో అల్లరి మూకలు నలువైపులా పరుగెత్తారని ఆమె చెప్పారు. గత రెండు రోజుల నుంచి ఉచితంగా మద్యం పంపిణీ చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం నివాసాల మధ్య బార్‌ను యాజమాన్యం తొలగించాలని డిమాండ్ చేశారు. అభ్యుదయ మహిళా మండలి సభ్యులు సహకారంతో శాంతియుతంగా దుకాణం తీసేవరకు పోరాటం కొనసాగిస్తామని స్వర్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.విజయ, శ్రీదేవి, ఎం.విజయ, స్వర్ణకుమారి, జ్ఞానవతి తదితరులు పాల్గొన్నారు.



మహిళలు, బార్ యాజమాన్యం మధ్య వాగ్వాదం

సర్వేయర్‌కు ప్రశంసాపత్రం

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల్లోని ఉద్యోగులకు ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాల్లో భాగంగా బాపులపాడు సర్వేయర్ గండికోట రంగారావుకు ప్రశంసాపత్రం లభించింది. మంగళవారం మచిలీపట్నంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, ఉప తహసీల్దార్ మోహనరావు, కార్యాలయ సిబ్బంది రంగారావుని అభినందించారు.



మంత్రి రవీంద్ర నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న రంగారావు

ఇల్లు కూల్చివేత ప్రయత్నంపై నిరసన

గన్నవరం (హనుమాన్‌జంక్షన్): పంచాయతీ అధికారులు నోటీసులు ఇవ్వకుండా నిర్మాణంలో ఇంటిని పడగొట్టేందుకు ప్రయత్నించడంతో ఇంటియజమాని, బంధువులు నిరసన ప్రదర్శన చేశారు. గన్నవరం పోలీసు స్టేషను సమీపంలోని మార్కెటుయార్డు వద్ద గోగులమూడి రత్నానికి చెందిన ఇల్లు నిర్మాణంలో ఉంది. నిర్మాణానికి అనుమతులు తీసుకోలేదంటూ మంగళవారం అర్ధరాత్రి దాటాక పంచాయతీ కార్యదర్శి యంత్రాలను తెచ్చి పడగొట్టేందుకు ప్రయత్నించారు. నోటీసులేమీ ఇవ్వకుండా అకస్మాత్తుగా ఎలా పడగొడతారంటూ ఇంటియజమాని బంధువులు ఎదురుతిరిగారు. అప్పటికి పంచాయతీ అధికారులు పడగొట్టే ప్రయత్నాలు ఆపి వెళ్లిపోయారు. అడిగినంత లంచం ఇవ్వలేదనే వ్యక్తిగత కక్షతోనే పంచాయతీ కార్యదర్శి ఇల్లు పడగొట్టేందుకు ప్రయత్నించారని ఇంటి యజమాని ఆరోపిస్తున్నారు. ఈ ప్రయత్నాలకు నిరసనగా తన బంధువులతో కలసి బుధవారం కొద్దిసేపు గన్నవరం-ఆగిరిపల్లి రహదారిపై ధర్నా చేశారు. పంచాయతీ కార్యదర్శిపైనా, అతనికి మద్దతునిచ్చిన ఉపసర్పంచి, ఇతర అధికార పార్టీ నాయకులపైనా చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఘటనపై వివరణ ఇచ్చేందుకు పంచాయతీ కార్యదర్శి విజయసారథి అందుబాటులో లేరు.



రాస్తారోకో చేస్తున్న ఆందోళనకారులు

రైతుబజారు నిర్మాణం వేగవంతం చేయాలి

గన్నవరం (హనుమాన్‌జంక్షన్): గన్నవరం ఆర్టీసీ బస్టాండు వద్ద రూ.80లక్షల మార్కెటింగ్ శాఖ నిధులతో నిర్మిస్తున్న రైతుబజారు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు సూచించారు. బుధవారం నిర్మాణ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. మొత్తం 64 దుకాణాల నిర్మాణాన్ని ఆగస్టు నెలాఖరుకు పూర్తిచేస్తామని మార్కెటింగుశాఖ ఇంజినీర్లు తెలిపారు. కార్యదర్శి ఆనంద్, డైరెక్టర్లు అప్పారావు, అంకాలు, నీలం ప్రవీణ్ కుమార్, దొంతు చిన్నా, పాలడుగు నాని తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న బసవరావు తదితరులు

ఘనంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

అంపాపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : జన్మాష్టమి వేడుకల్ని అంపాపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి గ్రామోత్సవం చేశారు. తీన్‌మార్ డప్పులు, మేళతాళాల నడుమ యువకులు కోలాహలం చేశారు. అనంతరం శ్రీరామచంద్రస్వామి దేవస్థానం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచి కాకాని సంజయ్, ఉపసర్పంచి గోళ్ల కొండలరావు, గ్రామ తెదేపా అధ్యక్షుడు వేమూరి అంజన్‌కుమార్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండలంలో బొకినాల, ఉంగుటూరు గ్రామాల్లో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూములు, ఇతర సమస్యలపై బొకినాలో 9, ఉంగుటూరులో 26 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. సర్వేయర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

మానికొండ, ఇందుపల్లి (ఉంగుటూరు) : మానికొండ, ఇందుపల్లి, తరిగొప్పల గ్రామాల్లో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మురగు కాలువల్లో పూడికతీశారు. రోడ్ల వెంట ఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. ఈవోపీఆర్డీ నరసింహారావు, ఎంపీడీవో శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : ఉంగుటూరు మండల పొణుకుమాడులో ప్రాథమికోన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ హనుమాన్‌జంక్షన్ సభ్యులు వీరమాచనేని రామబ్రహ్మం వారి తండ్రి భావనారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.20వేలు విలువ చేసే రాత పుస్తకాలు, చెప్పులు, ఇతర వస్తువులు అందజేశారు. సర్పంచి శ్రీనివాసరావు, ఉప సర్పంచి అన్నే శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

కేసరపల్లి (హనుమాన్‌జంక్షన్): కేసరపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు గన్నవరం మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు బీరువాను బహూకరించారు. బుధవారం జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, ఎంపీటీసీ నీలం ప్రమీలారాణి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయినికి అందజేశారు.



పాఠశాలకు బహూకరించిన బీరువాతో దాతలు, ప్రజాప్రతినిధులు



మంత్రి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

మంత్రి దిష్టిబొమ్మ దహనం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో ఎస్సీలను కించపరిచేలా మాట్లాడారని ఆరోపిస్తూ బాపులపాడు మండల వైకాపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. బుధవారం సాయంత్రం స్థానిక అభయాంజనేయస్వామి కూడలిలో ఆందోళన చేపట్టారు. ఎంపీటీసీ బేతాళ ప్రమీలారాణి, వెలగపల్లి ప్రదీప్ ఆధ్వర్యంలో కార్యకర్తలు మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు.


పదివేలు.. వేడుకోలు

- ఎనిమిది నెలల క్రితం కార్డుల మంజూరు
- ఇంకా అందని రేషన్
- ఆందోళనలో అర్హులు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

రేషన్‌కార్డు.. ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్తగా వీటిని మంజూరు చేస్తూనే ఉన్నా.. ఇంకా తీసుకోవాల్సిన వారు అర్జీలు పెడుతూనే ఉన్నారు. అందుకే ప్రస్తుత తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రెండు దఫాలుగా జన్మభూమిలో పెద్దఎత్తున తెల్లరేషన్‌కార్డులు జారీ చేసింది. వాటి కోసం ఎదురు చూసే వారి సంఖ్య బాగా తగ్గిపోయిందనే చెప్పవచ్చు. దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించలేదన్నట్లుగా.. గత జన్మభూమిలో రేషన్‌కార్డులు పొందిన వారి ఆనందం అంతలోనే ఆవిరైపోయింది. ప్రజాసాధికార సర్వేలో దొర్లిన పొరపాట్లు వీరికి శాపంగా పరిణమించాయి. కూలీ పనులు చేసుకునే వారికి కార్లు ఉన్నట్లుగా, పన్నులు చెల్లిస్తున్నట్లుగా నమోదవ్వడంతో వీరికి రేషన్‌ను నిలిపివేశారు. తామంతా నిజంగా అర్హులమేనని వీరు మొత్తుకున్నా పునఃపరిశీలన పేరుతో వీరికి ఇప్పటికీ రేషన్ ఇవ్వడంలేదు. దీంతో వీరంతా పదేపదే తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పడిగాపులు పడుతున్నారు.

రేషన్ పంపిణీలో అక్రమాల నిరోధానికి ఈ-పోస్‌ను అమలు చేస్తున్న ప్రభుత్వం, అనర్హులకు రేషన్ దక్కకుండా ప్రజా సాధికార సర్వే వివరాలను అనుసంధానం చేసింది. ఈ నేపథ్యంలో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారికి, పన్నులు పెద్ద మొత్తంలో చెల్లిస్తున్న వారికి, ప్రభుత్వ సంస్థల్లో ఒప్పంద ఉద్యోగాలు చేస్తున్న వారి కార్డుల్ని అచేతన(ఇన్‌యాక్టివ్) జాబితాలోకి నెట్టేసింది. ఫలితంగా వీరెవ్వరికీ చౌక దుకాణాల ద్వారా సరకులు అందడంలేదు. అనర్హులై ఉండి కార్డులు పొందిన వారి విషయంలో ఎలాంటి అభ్యంతరం లేకున్నా, అర్హులైన వారికి కూడా ఇదే పంథాలో రేషన్ స్తంభింపజేయడంపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.



10,000

ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో 1,01,261, కృష్ణాజిల్లాలో 37,400 కొత్త తెల్లరేషన్‌కార్డులు జారీ చేశారు. ఆధార్, ప్రజాసాధికార సర్వే వివరాలతో సరిపోల్చి ఇందులో అనర్హులున్నట్లుగా గుర్తించిన అధికారులు, లబ్ధిదార్లకు కార్డులు వచ్చినా రేషన్ తీసుకునే అవకాశంలేకుండా ఈపీడీఎస్ సైట్‌లో ఆయా కార్డుల్ని అనర్హమైనవిగా పేర్కొంటూ రేషన్ పంపిణీకి అడ్డుకట్ట వేశారు. రెండు జిల్లాల్లో కలిపి ఈ విధంగా దాదాపు 10 వేలకు పైగా కార్డుల్ని అనర్హుల జాబితాలో పెట్టారు. గుంటూరులో 7,500, కృష్ణాలో మూడు వేల కార్డులు ఉంటాయని పౌరసరఫరాల అధికారులు తెలిపారు. మండలాల వారీగా కార్డుల సంఖ్యలతో వారికి ఏ కారణం చేత కార్డు నిలుపుదల చేసింది వివరిస్తూ నివేదికలు పంపారు.

ముందుకు సాగని ప్రక్రియ

అనర్హులైన వారి వివరాలు ఆయా తహసీల్దార్ కార్యాలయాలకు చేరిన తర్వాత ఆర్.ఐ, సీనియర్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పునఃపరిశీలన చేయాల్సి ఉంది. జాబితాలో పేర్కొన్న విధంగా వారికి నిజంగానే కారుందా, లేక పన్ను చెల్లిస్తున్నారా, ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తున్నారా, లేదా అన్నది నిర్ధరించుకుని నివేదిక జిల్లా పౌరసరఫరాల కార్యాలయానికి పంపాల్సి ఉంది. ఈ విధంగా కృష్ణాజిల్లాలో ఇప్పటివరకు 120, గుంటూరు జిల్లాలో 291 మంది వివరాలు మాత్రమే పౌరసరఫరాల కార్యాలయాలకు చేరినట్లు సమాచారం. వీటిని కమిషనర్, ఎన్ఐసీ కార్యాలయాలకు పంపి కార్డుల్ని చేతనం(యాక్టివ్)గా మార్చినట్లు రెండు జిల్లాల బాధ్యులు 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు. గుంటూరులో రెండు నెలల నుంచి వీరికి రేషన్ ఇస్తున్నట్లు డీఎస్‌వో చెప్పగా, కృష్ణాలో ఈ నెల నుంచి ఇవ్వనున్నట్లు చెప్పారు. మరి మిగతా పదివేల కార్డుల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. వీరంతా నిజంగా అనర్హులేనా, లేకుంటే తహసీల్దార్ కార్యాలయాల నుంచి నివేదికలు వెళ్లలేదా అన్నదాంట్లో ప్రతిష్టంభన నెలకొంది. ఇప్పటికీ రెండు జిల్లాల్లో పలువురు అర్హులు రేషన్ కోసం అధికారులు, డిపోల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

8 నెలలుగా..

జనవరిలో కొత్త కార్డులు పంపిణీ చేసినప్పటికీ రేషన్ మాత్రం ఫిబ్రవరి నుంచి ఇచ్చేలా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు జారీ అయ్యాయి. దీంతో ఫిబ్రవరిలో రేషన్ తీసుకునేందుకు వెళ్లిన కార్డుదార్లలో చాలా మంది, తమ కార్డులు ఇన్‌యాక్టివ్ జాబితాలో ఉండటంతో ఒట్టి చేతులతో వెనుదిరగాల్సి వచ్చింది. అప్పట్నుంచీ వీరు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, పడిగాపులు పడుతూనే ఉన్నారు. ఏడు నెలలు గడిచినా వీరికి మోక్షం లభించలేదు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సైతం సమస్య పరిష్కారానికి అధికారులు వేగంగా కృషి చేయాలని సూచించినా, రెవెన్యూ, పౌరసరఫరా శాఖల మధ్య సమన్వయ లోపంతో ఈ ప్రక్రియ కొన'సాగు'తూనే ఉంది. దీంతో లబ్ధిదార్లుకు ఏడు నెలలుగా ఎదురుచూపులే మిగిలాయి.

వచ్చినంత వరకు పునరుద్ధరణ

ఆధార్ అనుసంధానం, ప్రజా సాధికార సర్వే వివరాల ఆధారంగా జనవరిలో పంపిణీ చేసిన కార్డుల్లో అనర్హుల్ని గుర్తించి రేషన్ నిలిపివేశాం. జాబితాలో చాలామంది అర్హులున్నట్లు ఫిర్యాదులు రావడంతో సర్వే చేపట్టి అర్హుల వివరాలను పంపాల్సిందిగా తహసీల్దార్ కార్యాలయాలకు సూచించాం. ఈ ప్రకారం ఇప్పటివరకు 291 మంది వివరాలు మాత్రమే వచ్చాయి. వెంటనే వాటిని ఎన్ఐసీ, పౌరసరఫరాల కమిషనర్‌కు నివేదించి యాక్టివ్ జాబితాలో ఉంచాం. మిగతా వారి వివరాలు వస్తే ఇలాగే పరిష్కారం చేస్తాం. నిజంగా అర్హులై ఉండీ, రేషన్ నిలిచిపోయిన వారు తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పుడైనా అర్జీ దాఖలు చేసుకుంటే పరిష్కారం లభిస్తుంది.

- ఈ.చిట్టిబాబు, గుంటూరు జిల్లా పౌరసరఫరాల అధికారి

ఆర్గానిక్ సర్టిఫికేషన్ తప్పనిసరి

పటమట, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించే రైతులు తమ ఉత్పత్తులను ప్రీమియం ధరకు అమ్మాలంటే ముందుగా ఆర్గానిక్ సర్టిఫికేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ ఎక్స్‌పోలో బుధవారం రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పాటు నిరంతరం సేంద్రియ పద్ధతులను



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

పాటించి పంటలను పండిస్తే రైతులకు మొదటి సంవత్సరం ఇన్ కన్వర్షన్ సర్టిఫికెట్ ఇస్తారన్నారు. మూడో సంవత్సరం పూర్తయ్యేసరికి పూర్తి సర్టిఫికెట్ ఇస్తారని చెప్పారు. సర్టిఫికెట్ పొందిన రైతులు ఈ ఉత్పత్తుల మార్కెట్‌లో తమ పంటను మంచి ధరకు అమ్మవచ్చని పేర్కొన్నారు. దళారుల బెడద లేకుండా నేరుగా వినియోగదారునికి అందించవచ్చని తెలిపారు. సదస్సులో వేదిక్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఏజెన్సీ నుంచి డాక్టర్ మౌనిష్, అత్తిలి ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఉపాధ్యక్షుడు నారాయణ రైతులు, ఉత్పత్తిదారుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం నర్సరీ మేనేజ్‌మెంట్ రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప జిల్లాల నుంచి దాదాపు 200 మంది రైతులు పాల్గొని నర్సరీ పెంపకంలో ఆధునిక పద్ధతులు గురించి నర్సరీలో చీడపీడల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డాక్టర్ వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ, ఎన్‌హెచ్‌బి, ఎన్ఐపీహెచ్ఎం నుంచి శాస్త్రవేత్తలు పాల్గొని చర్చించారు. ఉద్యాన శాఖ నుంచి ధర్మజ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, ఏపీఎంఐపి నుంచి ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్, నెటాఫిన్ నుంచి సుబ్బారావు, జైన్ ఇరిగేషన్ సిస్టమ్ వారు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూక్ష్మ సేద్యం గురించి నర్సరీ రైతులకు వివరించారు. సేంద్రియ పద్ధతుల్లో ఉద్యాన పంటలు పండించే రైతులు, బయ్యర్స్ సమావేశాన్ని నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల రైతులు ఇందులో పాల్గొన్నారు. ఏపీఎంఐపీ ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్, డీడీహెచ్‌లు పావులూరి హనుమంతరావు, ఎస్.రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు పురస్కారాలు



పురస్కారాలు పొందిన ఉద్యోగులతో సదరన్ డిస్కం సీఎండీ హెచ్.వై.దొర

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(సదరన్ డిస్కం) పరిధిలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు ఆ సంస్థ ప్రధాన కార్యాలయం తిరుపతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంగళవారం పురస్కారాలను అందజేశారు. వీరిలో గుంటూరు జిల్లా నుంచి ఏడుగురు ఎంపిక కాగా, కృష్ణా జిల్లా నుంచి కేవలం ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం. వీరికి ఆ సంస్థ సీఎండీ హెచ్‌వై దొర బహుమతులను అందజేశారు. వీరిలో యు.హనుమయ్య(డీఈ, రూరల్), జె.శ్రీనివాసులరెడ్డి(డీఈ, డీపీఈ), కె.బాబు(ఏడీఈ, రూరల్-2), వి.పులికొండ(ఏడీఈ, టీఆర్ఈ) ఎంపికయ్యారు. అకౌంట్స్ విభాగం నుంచి ఏవీఎస్ఎస్ ప్రసాద్ (జూనియర్ అకౌంట్స్ ఆఫీసరు), కె.రమేష్ (సీనియర్ సహాయకులు, పిడుగురాళ్ల), ఎన్.సరోజినిదేవి (జూనియర్ సహాయకులు, సత్తెనపల్లి) ఉన్నారు. కృష్ణా జిల్లా నుంచి పార్ధసారథి(డీఈ ఎంఅండ్‌పీ) ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరం (2016-17)లో ఉద్యోగుల పనితీరును పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు.

రసవత్తరంగా గుంటూరు, కడప మ్యాచ్

తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో గుంటూరు

ఏడు వికెట్లు తీసిన కడప బౌలర్ అల్తాఫ్‌హుస్సేన్

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-16 గ్రూప్-బి క్రికెట్ టోర్నీలో భాగంగా ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో గుంటూరు, కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజైన బుధవారం మ్యాచ్ పలు మలుపులు తిరిగింది. తొలి ఇన్నింగ్స్‌లో కడపను తక్కువ స్కోరుకే కట్టడి చేసిన గుంటూరు జట్టు ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టును కడప జిల్లాకు చెందిన కుడిచేతివాటం స్పిన్నర్ అల్తాఫ్ హుస్సేన్ దెబ్బతీశాడు. అద్భుతమైన బౌలింగ్‌తో ఏకంగా ఏడు వికెట్లు తీసి బెంబేలెత్తించాడు. మ్యాచ్‌కు గురువారం చివరిరోజు.

గుంటూరుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

నాలుగు వికెట్ల నష్టానికి 52 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన కడప జట్టు 84.2 ఓవర్లలో 136 పరుగులకు కుప్పకూలింది. గుంటూరు జట్టు బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ కడప జట్టు బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేశారు. ఈ జట్టులో ఎస్. అల్తాఫ్‌హుస్సేన్ 33 పరుగులు చేయగా, ఎస్ఎండీ అబ్బాస్ 31 పరుగులు చేశాడు. ఎస్.అదిల్ హుస్సేన్ 11 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ పెద్దగా రాణించకపోవటంతో కడప జట్టు స్వల్ప స్కోరుకే పరిమితమైంది. గుంటూరు బౌలర్లలో జి.కార్తీక్, వి.సాయిఅఖిల్, పి.అక్షయ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. గుంటూరు జట్టుకు 36 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.



గుంటూరు, కడప జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లోని దృశ్యం

గడగడలాడించిన అల్తాఫ్‌హుస్సేన్

తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించామనే ఆనందం గుంటూరు జట్టుకు ఎంతోసేపు నిలువలేదు. కడప బ్యాటింగ్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన అల్తాఫ్ హుస్సేన్ తన ఆఫ్‌స్పిన్ మయాజాలంతో ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టి గుంటూరు జట్టును బెంబేలెత్తించాడు. ఇతని ధాటికి గుంటూరు జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. రెండోరోజు ఆటముగిసే సమయానికి 34.4 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. ఈ జట్టులో మహిమకుమార్ 28, కార్తిక్ రెడ్డి 18, అభిషేక్ 15 పరుగులు చేసి ఔటయ్యారు. షేక్ రషీద్ 11 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలుపుకుని గుంటూరు జట్టు 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. కడప రెండో ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. దీంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. ఈ మ్యాచ్‌లో ఫలితం తేలే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భక్తులకే ప్రాధాన్యం



బృహత్తర ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి

దసరా సమయంలో అందుబాటులోకి ఘాట్ రోడ్డు

దుర్గగుడి ఈవో సూర్యకుమారి

'ఈనాడు-ఈటీవీ' ఫోన్ఇన్‌కు మంచి స్పందన



ఈనాడు, అమరావతి - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబరు 21 నుంచి 30వ తేదీ వరకు దసరా నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు లక్షల మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రస్తుతం భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులపై దుర్గగుడి ఈఓ సూర్యకుమారితో 'ఈనాడు-ఈటీవీ' బుధవారం ఫోన్ ఇన్ నిర్వహించింది. ఆ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. పెద్దసంఖ్యలో భక్తులు ఫోన్ చేసి తమ సందేహాలు, సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా.. ఈఓ సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న: ఇంద్రకీలాద్రిపై పాత నిర్మాణాలు తొలగించి సంవత్సరం గడిచింది. ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదు.

- రాజారావు, విజయవాడ

ఈవో: కృష్ణా పుష్కరాలప్పుడు పాత నిర్మాణాలను తొలగించాం. బృహత్తర ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. పైన తొలగించిన నిర్మాణాల్లో ఒక్కటి కూడా నిర్మించే అవకాశం లేదు. కేవలం భక్తజన సౌకర్యాలకే ప్రాధాన్యం ఇస్తాం. భక్తులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులన్నింటినీ ఒక్కొక్కటిగా తొలగిస్తూ వస్తున్నాం.

ప్రశ్న: ప్రస్తుతం ఏడంతస్తులు ఎక్కి అమ్మవారి దర్శనానికి వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది. దసరా వేడుకల్లో లక్షల మంది భక్తులు వస్తారు. ఘాట్ రోడ్డును దసరాకు అందుబాటులోనికి తీసుకువస్తారా? వాహనాలను కొండపైకి అనుమతిస్తారా?

- సూర్యచంద్రరావు, గవర్నర్‌పేట



ఈవో: దసరా సమయానికి ఘాట్ రోడ్డును తాత్కాలికంగా అందుబాటులోనికి తీసుకొస్తాం. వీఐపీలు, వృద్ధులు, వికలాంగులకు వేర్వేరుగా పికప్ పాయింట్లు పెట్టి అక్కడి నుంచి ఆలయం వాహనాల్లో పైకి తీసుకొస్తాం. ప్రైవేటు వాహనాలను అనుమతించం. సామాన్య భక్తులకు దర్శనానికి ఇబ్బందిలేకుండా చూస్తాం.

ప్రశ్న: అన్నదానంలో పులిహోర బదులుగా సాంబారు అన్నం పెడితే అమ్మవారి ప్రసాదంగా స్వీకరిస్తాం.

- సరళ, కృష్ణలంక

ఈవో: ఉత్సవాల సమయంలో భక్తులు ఎక్కువగా ఉంటారు. అప్పుడు అందరికీ సాంబారన్నం అంటే ఆలస్యం అవుతుంది. భక్తులకు వేచి ఉండే సమయం పెరిగిపోతుంది. అందుకే వెంటవెంటనే ఇచ్చేలా పులిహోర, పెరుగన్నం లాంటివి ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: దుర్గమ్మ అంతరాలయ దర్శనం టికెట్ రూ.300 పెట్టారు. నలుగురు కుటుంబసభ్యులతో కలిసి దర్శనం చేసుకోవాలంటే రూ.1200 కేవలం దర్శనానికే వెచ్చించాల్సి వస్తోంది. అదనంగా సెల్‌ఫోను, పాదరక్షలు, బ్యాగులు, రవాణా ఛార్జీలు కలిపితే అయ్యే వ్యయం పేద, మధ్యతరగతి వర్గాలకు పెనుభారంగా ఉంది. టిక్కెట్టు ధర తగ్గించరా?

-సారథి, సత్యనారాయణపురం.

ఈవో: కృష్ణా పుష్కరాల సమయంలో అంతరాలయ దర్శనం టిక్కెట్టు ధరను రూ.500 చేశాం. సీఎం చంద్రబాబు సూచనతో రూ.300లకు తగ్గించాం. సాధారణ రోజుల్లో టిక్కెట్టు ధరను తగ్గించమని భక్తులు, పాలక మండలి సభ్యులు సూచించారు. అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం.

ప్రశ్న: వయోపొరులు అమ్మవారి దర్శనానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న రెండు లిఫ్టులకు రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఉత్సవాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మా పరిస్థితి ఏమిటి? - వెంకటేశ్వరరావు, సత్యనారాయణపురం



ఈవో: వయోపొరులకు మల్లికార్జున మహామండపంలోని లిఫ్టుల్లో ప్రవేశానికి అవకాశం కల్పించాం. అయితే లిఫ్టును వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పరిష్కారం కోసం మరో నాలుగు పవర్ లిఫ్టలను నెల రోజుల్లో అందుబాటులోకి తెస్తాం.



ప్రశ్న: అంతరాలయ దర్శనానికి వెళ్లేటప్పుడు ఇతరులను క్యూలైన్లోకి మధ్యలో అనుమతిస్తున్నారు. అప్పటి వరకు క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు మరింత సమయం ఉండాల్సి వస్తోంది. రూ. 300 పెట్టి టిక్కెట్టు కొనుగోలు చేసిన తరువాత ఇతరులను మధ్యలో ప్రవేశపెట్టడం ఎంతవరకు సబబు?

- రామారావు, గవర్నరుపేట

ఈవో: అంతరాలయ దర్శనానికి వెళ్లేటప్పుడు కొందరు మధ్యలో చేరడం వాస్తవమే. ఇతర దేవాలయాలకు ఉన్నట్లు ఇక్కడ బ్రేక్ దర్శనం లేకపోవడంతో అలా చేయాల్సి వస్తోంది. ప్రొటోకాల్ ఉన్న వ్యక్తులను దర్శనానికి తీసుకువెళ్లేటప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతాయి. భక్తులు సహకరించాలి.

ప్రశ్న: నాలుగు బ్యాటరీ కార్లలో ఒకటే పనిచేస్తోంది. మిగతా మూడు అందుబాటులో లేవు. ఇబ్బందిగా ఉంది.

- రాఘవరావు, వన్‌టౌన్



ఈవో: డ్రైవర్ల కొరత, బ్యాటరీ ఇబ్బందుల వల్ల కొన్ని అందుబాటులో లేవు. అన్నింటినీ అందుబాటులో ఉంచుతాం.

ప్రశ్న: అన్నదాన కేంద్రం వద్ద భక్తులు చెప్పులను చేతులతో తీసి కౌంటర్‌లో పెట్టిన తర్వాత క్యూలైన్లలోకి ప్రవేశిస్తున్నారు. మధ్యలో ఎక్కడా చేతులు కడుక్కునేందుకు నీళ్లు లేవు. చెప్పులు పట్టుకున్న చేతులతోనే భోజనం చేయాల్సి వస్తోంది.?

- రాజశేఖర్, లబ్బీపేట

ఈవో: ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకుంటాం. భక్తులు మధ్యలో చేతులు కడుక్కునేలా ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: భక్తులు తమ మొక్కుబడులు చెల్లించేందుకు ధన, వస్తురూపంలో అమ్మవారికి విరాళాలు ఇస్తుంటారు. దేవస్థానం సిబ్బంది మాత్రం వస్తువులు వద్దు.. నగదు ఇవ్వండి.. దేవస్థానానికి ఉపయోగపడతాయని చెబుతున్నారు. అలా వత్తిడి చేయడం సరైన విధానమేనా? -శాంతి, విజయవాడ.

ఈవో: అమ్మవారికి తయారు చేయించే ఆభరణాలు భక్తులు తమకు ఇష్టమైన కొలతల ప్రకారం తయారు చేయిస్తే అలంకరణకు సాధ్యపడవు. అమ్మవారికి అలంకరించాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. లేదా నగదు రూపంలో ఇచ్చినప్పుడు మాత్రమే ఉపయోగపడుతుందని సిబ్బంది చెబుతారు. మొక్కుబడులు ఉన్నప్పుడు మాత్రం వాటి విషయంలో సిబ్బంది జోక్యం చేసుకోరు.

ప్రశ్న: అమ్మవారికి నివేదన సమర్పించే సమయంలో భక్తులను నిలిపి వేయాలి. అమ్మవారి నివేదన పూర్తికాగానే భక్తులను క్యూలైన్లో వదిలిపెట్టడంతో క్షేత్రపాలక ఆంజనేయస్వామికి నివేదన సమర్పించడం సమస్యగా మారుతోంది.

- సాయికుమార్, వన్‌టౌన్

ఈవో: అమ్మవారికి నివేదన సమర్పించే సమయం 12 నుంచి 12.20 గంటలు. ఆ సమయంలో అమ్మవారితో పాటు క్షేత్రపాలకునికి కూడా నివేదన సమర్పించాలి. ఆ సమయంలో భక్తులను వదిలిపెడితే అక్కడున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: దుర్గగుడి ఘాట్ రోడ్డు సహా అన్నీ మూసివేసి నాలుగు నెలలు గడుస్తోంది. ఎన్ని రోజులు మరమ్మతులు చేస్తారు. మల్లికార్జున మహామండప మార్గంలో అమ్మవారి దర్శనం చేసుకోవడం కష్టంగా ఉంది. - దేవి, విజయవాడ



ఈవో: ఘాట్ రోడ్డును మరమ్మతుల కోసం మూసివేశాం. దసరా ఉత్సవాల తర్వాత మళ్లీ మూసేసి కొంతకాలం పనులు చేపడతాం. గతంలో లాగే క్యూలైను నిర్మాణం చేసి ఘాట్ రోడ్డు మీదుగా భక్తులను దసరా ఉత్సవాల్లో దర్శనానికి అనుమతిస్తాం.

ప్రశ్న: లిఫ్టు మార్గంలో మహిళలు అమ్మవారి దర్శనం చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దసరా ఉత్సవాల్లో కుంకుమార్చన పూజ చేయించుకునేవారికి లిఫ్టులో అవకాశం ఉంటుందా?

- లక్ష్మీదుర్గ, సీతారామపురం

ఈవో: ప్రస్తుతం రెండు లిఫ్టులు మాత్రమే ఉన్నందున ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. ఉన్న లిఫ్టులు వృద్ధులు, వికలాంగులకు కేటాయించినందున కుంకుమార్చన పూజకు వచ్చే మహిళలకు లిఫ్టు సౌకర్యం కల్పించలేం. కుంకుమార్చన కోసం వచ్చేవారిని ప్రత్యేకంగా తీసుకొచ్చే ఏర్పాట్లు చేయనున్నాం.


ప్రశ్న: దసరాలో వయోపొరులు, వికలాంగులకు ప్రత్యేకంగా ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా.? - వేణుగోపాలశర్మ, మొగల్రాజపురం

ఈవో: దసరాలో వయోపొరులు, వికలాంగులకు ప్రత్యేకంగా కొన్ని పికప్ పాయింట్లను ఏర్పాటు చేస్తాం. అక్కడికి చేరుకుంటే ప్రత్యేక బస్సుల్లో కొండపైకి తీసుకెళ్లి దర్శనం చేయిస్తాం. ఎక్కడెక్కడ పికప్ పాయింట్లు పెడతామనే వివరాలు పోలీసులతో చర్చించి పత్రికల ద్వారా వెల్లడిస్తాం.

ప్రశ్న: ఇంద్రకీలాద్రి కింది భాగంలో వాహనాల పార్కింగ్ విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - రమణ, భవానీపురం



ఈవో: వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. కుమ్మరిపాలెం వద్ద శాశ్వతంగా ఆలయానికి సంబంధించిన పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం. వాహనాదారులు అక్కడే భద్రంగా వాహనాలను నిలుపుకోవచ్చు. అక్కడి నుంచి దేవస్థానం బస్సుల్లో ఆలయం వద్దకు చేరుకుంటారు. దీనికి కొంత సమయం పడుతుంది.



మట్టి గణపతికే జై బోలో

రసాయనాలతో కూడిన విగ్రహాలతో కాలుష్యం
నవ్యనగరిలో పర్యావరణహితంగా చవితి

నేల, నీరు, చెట్టు, గాలి భగవంతుని స్వరూపాలు. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేసేదే వినాయక చవితి పండుగ. నేల నుంచి మట్టిని స్వీకరించి సహజమైన విఘ్నేశ్వరుని ప్రతిమను తయారు చేసి పసుపు, కుంకుమ, పూలు, ఆకులతో అలంకరణ చేసి స్వామి వారికి ఆకులు, పూలు పత్రి రూపంలో నైవేద్యంగా సమర్పించడం వెనుక పర్యావరణహితం ఉంది. మానవ జీవితం ప్రకృతితో ముడి పడి చివరకు జలం ద్వారా మట్టిలో కలిసిపోతుందనేది నిమజ్జన ఉద్దేశం. సత్యం, ధర్మం ప్రకారం జీవనం సాగిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడం చవితి పండుగ లక్ష్యం. దీనికి భిన్నమైన పరిస్థితుల్ని మనం కొంతకాలంగా ఈ పండుగ సమయంలో చూస్తున్నాం. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి జరుగుతున్న నష్టం.. ముంచుకొస్తున్న ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తిని పసిగట్టిన నేటితరం చవితి పండుగను పర్యావరణ హితంగా మారుస్తోంది.

ఐక్యత మంత్రం ప్రస్ఫుటమయ్యే కొద్ది పండుగల్లో వినాయక చవితి ఒకటి. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలందరూ కలిసికట్టుగా నిర్వహించుకునే పెద్ద పండుగ ఇది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో చవితి వేడుకల్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. రెండు జిల్లాల్లో సుమారు 20 నుంచి 22 వేల విగ్రహాలకు నవ రాత్రుల పూజలకు ముస్తాబవుతాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ పండుగకు జరిగే వ్యాపారం సుమారు రూ.400 నుంచి రూ.500 కోట్ల వరకు ఉంటుంది. ఒక్కో ఉత్సవ కమిటీ గ్రామాల్లో రూ. 50 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేస్తే దీనికి నాలుగు నుంచి ఆరింతల ఖర్చు పట్టణాలు, నగరాల్లో ఉంటుంది. పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకు సందడి నెలకొంటుంది. ఉత్సవ కమిటీల మధ్య అనారోగ్యకర పోటీ.. రసాయనాలతో కూడిన విగ్రహాలతో జరిగే నష్టంపై అవగాహనలేమితో సంతోషం రూపంలో కష్టాల్ని మనమే కొని తెచ్చుకుంటున్నాం.

ఇలా చేద్దాం...

★ కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలో ఇటీవల ప్రవాస భారతీయుల బృందం ఆధ్వర్యంలో పర్యావరణ హిత చవితి వేడుకలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు ఈ సదస్సుకు హాజరై రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పర్యావరణహితంగా చవితి వేడుకలు జరిగిలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ మాటలు ఆచరణలో చూపించి పల్లె ప్రజల ఆలోచనా దృక్పథాన్ని మార్చాల్సిన అవసరం ఉంది. అందుకు రసాయనాలతో కూడిన విగ్రహాలతో జరిగే నష్టాలపై కళాజాతలు, సినిమా హాళ్లు, గోడపత్రాలు, కరపత్రాలతో విస్తృత ప్రచారం చేయాలి. పర్యావరణహితంగా చవితి వేడుకల్ని నిర్వహించుకునే పంచాయతీలకు ప్రోత్సాహకాలను అందజేయాలి.

★ సమాజంలో గొప్ప వ్యక్తులు చెబితే వారి మాటల ప్రభావం ఎంతో కొంత ప్రజలపై ఉంటుంది. శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు గడిచిన మూడేళ్ళుగా పర్యావరణహితంగా చవితి వేడుకల్ని నిర్వహించుకుందామని సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మూడేళ్లలో సుమారు చాలా వరకు మార్పు వచ్చింది. సహజ సిద్ధ ప్రతిమల ఏర్పాటుకు పల్లె ప్రజలు ఇష్టత చూపిస్తున్నారు.

మహారాష్ట్ర ఆదర్శం

పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకల్ని నిర్వహించడంలో మహారాష్ట్ర ఆదర్శంగా ఉంది. సహజ సిద్ధమైన ప్రతిమల్ని ఏర్పాటు చేసుకుని ప్రకృతితో అనుసంధానమై పూజలు చేస్తారు. అక్కడి ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, పర్యావరణవేత్తలు పర్యావరణహిత చవితి వేడుకలు చేస్తున్న కృషికి మంచి ఫలితాలు వస్తున్నాయి.

★ పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న సంస్థలు, సేవాసంస్థలు సహజసిద్ధ ప్రతిమల్ని తయారు చేసి పంపిణీ చేస్తున్నాయి. వాటిని ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వం కూడా వివిధ సంస్థలతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మట్టి ప్రతిమల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలి.


★ చవితి వేడుకలు పర్యావరణహితంగా నిర్వహించుకునేందుకు పాఠశాలల నుంచి కృషి మొదలవ్వాలి. ఉపాధ్యాయులు పిల్లలతో మట్టి ప్రతిమల్ని తయారు చేయించాలి. వాటి ఉపయోగాల్ని వివరించాలి. రసాయనాల జోలికి వెళితే జరిగే నష్టాలను వివరించాలి. ఇలా చేయడంతో నేటి.. రాబోయేతరాలు సహజసిద్ధ ప్రతిమలతో పండుగ అసలు ఉద్దేశాన్ని నెరవేరుస్తాయి. ప్రకృతితో మమేకమవుతాయి.

ఈ హెచ్చరికలు పరిశీలనాంశం..

★ రసాయనాలతో కూడిన విగ్రహాలతో వాతావరణ కాలుష్యం ఏర్పడి అది పర్యావరణానికి.. ప్రజలకు తీవ్ర నష్టం కలగజేస్తుందని కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు హెచ్చరికలు చేస్తున్నాయి. మట్టి ప్రతిమలతో కాలుష్యం ఉండదని, రంగుల ప్రతిమలు అనారోగ్య హేతువులని పీసీబీలు ప్రచారం చేస్తున్నాయి.

★ రసాయనాలతో కూడిన విగ్రహాలు మనుషులకే కాకుండా జంతు జాలానికి ముప్పు తెస్తున్నాయి. అవి నీటిలో కరగక ముందే రేడియేషన్ రూపంలో నీరు, నేల కాలుష్యమై విష పదార్థాలను విడుదల చేస్తూ నీటిలో జంతుజాలాన్ని చంపేస్తున్నాయని స్విట్జర్లాండ్‌లోని వరల్డ్ వాటర్ మిషన్ హెచ్చరిక చేసింది.

★ విషాన్ని విడుదల చేసే రసాయనాల వాడకం పెరగడంతో క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరుగుతోందని ఎయిమ్స్ నివేదిక స్పష్టం చేసింది.



జీవనది కాలుష్యానికి అడ్డుకట్టపడాలి..

నవ్యనగరికి కృష్ణానది జీవనది. ఆ నది మూడువిధాల ప్రధానంగా కాలుష్యమవుతుంది. పంట పొలాల్లో వినియోగించే రసాయనాలు నదిలో కలపడం.. పరిశ్రమలు వెదజల్లే రసాయనాలు, మురుగు నీరు నదిలో కలవడం.. రసాయనాలతో కూడిన విగ్రహాలను నిమజ్జనం చేయడం. ప్రధాన కృష్ణా నది నుంచి చీలి ప్రవహించే కాలువల్లో ఈ కాలుష్యం జరుగుతోంది. గడచిన దశాబ్ద కాలంలో నీటి కాలుష్యం 15.5 శాతం నుంచి 28.3 శాతం వరకు పెరిగింది. దీంతో మధుమేహం, గుండె జబ్బులు, కిడ్నీలు, కాలేయం, క్యాన్సర్ వ్యాధుల వ్యాప్తి నవ్యనగరిలో ఆందోళన కలిగించే రీతిలో పెరుగుతున్నాయి.

రంగుల ప్రతిమల్లో అన్నీ విష రసాయనాలే..

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ), జిప్సం వంటి రసాయన పదార్థాలు, ఆయిల్ పెయింట్లతో పాటు విష రసాయనాలైన లెడ్, క్రోమియం, ఆర్సెనిక్‌తో విగ్రహాల్ని తయారు చేస్తున్నారు.

- సత్తెనపల్లి, న్యూస్‌టుడే



భారత స్వాతంత్రోద్యమం కీలక దశలో ఉన్న సమయంలో జాతిపిత మహాత్మాగాంధీని చూసి అప్పటి బ్రిటీషు ప్రధాన మంత్రి విన్‌స్టల్ చర్చిల్ గాంధీకి ప్రజల్లో ఉన్న ఆదరణపై సి. రాజగోపాలచారిని ఇలా అడిగారు. ఈ బక్క పలచని, సరిగా బట్టలు కూడా వేసుకోని, కళ్లద్దాలు అవసరమైన మనిషి(సౌందర్యం లేని) 49 కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నాడా. . అది ఎలా సాధ్యమైందని ఆరా తీశారు. అప్పుడు రాజగోపాలచారి ఇలా చెప్పారు. గాంధీజి వద్ద ఉన్న ఏకైక సమ్మోహన శక్తి ఆయన మాటే. ఆయన గిరిజనుల వద్ద గిరిజనుల భాష, హరిజనుల వద్ద హరిజనుల భాష, రాజకీయ నాయకుల వద్ద రాజకీయ భాష, బ్రిటీషువారి వద్ద అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడతారు.. ఎవరికి అర్థమయ్యే భాషలో వారితో మాట్లాడి భావ వ్యక్తీకరణతో 49 కోట్ల మందికి ఆ మహనీయుడు చేరువయ్యారు. భావ వ్యక్తీకరణకు ఇంత ప్రాధాన్యత ఉంది మరి.

మానవ జీవితంలో తాను సుఖంగా జీవించడానికి మనిషికి నైపుణ్యాలు ఎంతో అవసరం. వాటిలో ఒకటో తరగతి నుంచి తన చదువు ముగిసే వరకు బాహ్య సమాజంలో తిరుగుతూ చివరి అంకం వరకు అనుసరించాల్సిన ఏకైక నైపుణ్యం భావవ్యక్తీకరణ నైపుణ్యం. ఈ నైపుణ్యం కలిగిన విద్యార్థులు తమ జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటారు. సమాజానికి విలువైన ఆస్తిగా మారుతారు.

- శాన్‌పిట్రోడో, భారత ప్రభుత్వ మాజీ సలహాదారు, మాజీ నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్



మాటల వసపోద్దాం...


- చిన్నప్పటి నుంచే వెంటాడే భావ వ్యక్తీకరణ లోపం
- పిల్లలుగా ఉన్నప్పటి నుంచే వివిధ అంశాలపై మాట్లాడించండి

పెనునిద్దుర వదిలించేది.. మునుముందుకు సాగించేది.. పరిపూర్ణపు బతుకునిచ్చేది నేటి పోటీ ప్రపంచంలో వాక్చాతుర్యమే.. ఈ ఒక్క లక్షణం చదివిన చదువుకు వన్నె తెస్తుంది.. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరంపై నిలబెడుతుంది.. ఒక్క రోజులోనో నెలలోనో అబ్బే నైపుణ్యం కాదిది.. బడిఈడు వయస్సు నుంచే పిల్లలతో మాట్లాడించాలి..

మావాడు మాట్లాడలేడు.. బిడియం ఎక్కువ.. వేదికపై అందరినీ చూస్తే భయంతో విషయం మర్చిపోతాడు.. ఇవన్నీ మొదటి ప్రయత్నంలో సాధారణంగా ఎదురయ్యే అవరోధాలే.. ప్రతి రోజూ ఒక్కో అంశంపై విద్యార్థులతో మాట్లాడించడం ద్వారా పై లోపాలను అధిగమించవచ్చు.. ఎల్కేజీ నుంచి కళాశాల విద్యార్థి వరకు ఎవరికైనా ఈ సాధన ఉపయుక్తమే..

ఒకప్పుడు పిల్లలు గలగలా మాట్లాడేవారు. మూడో ఏడాది వచ్చిందంటే మాటల పరవళ్లు ఉండేవి. స్మార్ట్ యుగంలో అంతే స్మార్ట్ ఫోన్లు ప్రతి ఇంటికి చేరడంతో మాటల్లేవు.. కేవలం ఆటలే కనిపిస్తున్నాయి. పిల్లలతో మాట్లాడించడాన్ని ఎప్పుడో మానేశాం. అదే ఇప్పుడు వారిని ఉపాధి, ఉద్యోగాలకు దూరం చేస్తోంది. బాగా మాట్లాడే వ్యక్తి ఏ రంగంలోనైనా గొప్పగా ఎదగగలడు. ప్రతి ఇంటి నుంచి పిల్లల మాటల గలగలలు మొదలవ్వాలి. మాటే మంత్రం.. భావ వ్యక్తీకరణతో కలిగే ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

★ పిల్లల్లో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు లేకపోవడంతో వారి మనసుపై పెను ప్రభావం చూపించే అంశాలతో అంతర్మథనం చెందుతున్నారు. తమ సమస్యలు బయటకు ఎలా చెప్పాలో తెలియక బలవన్మరణాలు చెందుతున్నారు. స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను పిల్లలు చెప్పేలా కుటుంబం, విద్యాలయం, సమాజం ప్రోత్సహిస్తే వారి మానసిక స్థితి మెరుగై విద్యార్థుల ఆత్మహత్యలు తగ్గుతాయి.



-యశ్‌పాల్ కమిటీ చేసిన సూచనిది.

★ నవ్యాంధ్ర రాజధాని ప్రాంత పరిధిలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రవాస భారతీయుల బృందం వచ్చింది. పాఠశాలకు డిజిటల్ విద్యను చేరువ చేసిన క్రమంలో ఆ బృందం విద్యార్థులతో మాట్లాడాలని ప్రయత్నం చేసింది. మీ చదువులు ఎలా సాగుతున్నాయి.. మీ లక్ష్యాలేంటో చెప్పమని అడిగితే ఒక్కరూ నోరు మెదపలేదు. ఎవరితోనైనా మాట్లాడించండని ఉపాధ్యాయులను ఆ బృందం అడిగితే వారు తెల్లమొహం వేశారు. బలవంతంగా ఒకరిద్దరిని లేపినా వారు ఏం మాట్లాడారో వారికే అర్థమవ్వలేదు. విద్యార్థి వికాసానికి ఎంతో కీలకమైన భావవ్యక్తీకరణను విడనాడవద్దని, పిల్లలతో మాట్లాడించాలని ఆ బృందం గురువులకు సూచించి వెళ్లింది.

మాటలకూ మార్కులున్నాయ్..

భావ వ్యక్తీకరణకు 100కు 15 శాతం మార్కులు కేటాయించాలని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ సూచిస్తుంది. మన రాష్ట్రంలో గడచిన కొంతకాలం నుంచి ఒకటో తరగతి నుంచి పది వరకు అమల్లోకి వచ్చిన సమగ్ర నిరంతర మూల్యాంకనం(సీసీఈ) విధానంలోనూ మాటలకు మార్కులున్నాయి. 15 శాతం వెయిటేజీ మార్కులు వీటికి కేటాయించాలి. అయితే మాటలతోనే ఈ మార్కులు లభిస్తాయనే విషయం ఇప్పటివరకు పిల్లలకు తెలియదు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో...

'మనవద్ద ప్రతిభావంతులైన యువ సంపద ఎంతో ఉన్నప్పటికీ భావవ్యక్తీకరణ, జీవన నైపుణ్యాల్లేక 90 శాతం మంది అంతర్జాతీయ కంపెనీల్లో ఉపాధి, ఉద్యోగాలకు దూరమవుతున్నారు'.



- ఇటీవల విజయవాడలో నిర్వహించిన కార్పొరేట్ ఐటీ సంస్థల సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ అన్న మాటలివి.

ప్రస్తుతం భావ వ్యక్తీకరణలో మనం ఎంతగా వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. భావ వ్యక్తీకరణ నైపుణ్యం మెరుగుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం తీసుకుంటామని ఐటీ మంత్రి చెప్పారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపర్చి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు లభించేలా చూస్తామన్నారు.

తల్లిదండ్రులదే కీలక భూమిక...

★ బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే స్వేచ్ఛగా తమ అభిప్రాయాల్ని మాట్లాడేలా అవకాశం కల్పించాలి. కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితుల వద్ద ఎటువంటి బెరుకు లేకుండా వారు మాట్లాడేలా ప్రోత్సహించాలి.

★ ఆరేళ్ల పైబడిన విద్యార్థుల అభిప్రాయాలను గౌరవించాలి. స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని వారికి కల్పించాలి. వారి నోరు కట్టేసే పనులు వద్దే వద్దు.

★ భావ వ్యక్తీకరణకు వారు ఉపయోగించే భాష, పదాలు సరిగా ఉండేలా చూడాలి. ఏ పదాలు ఎప్పుడు ఉపయోగించకూడదో తెలియజేస్తే వారికి భాషతో పాటు పదాలపై పట్టుంటుంది.

★ భావ వ్యక్తీకరణకు దోహదపడే ప్రామాణిక పుస్తకాలు చదివేలా చూడాలి.

★ సమావేశాలు, సభలు, వార్షికోత్సవాల సందర్భంగా వేదికపై పిల్లలు మాట్లాడేలా తల్లిదండ్రులే దగ్గరుండి మరీ ప్రోత్సహించాలి. ఒకసారి వేదికపై మాట్లాడేందుకు వారు అలవాటైతే ఇక వెనక్కి తిరిగి చూడరు.

నవ్యనగరిలో విద్యార్థులిలా..

ఒకటి నుంచి పది విద్యార్థులు : 13.50 లక్షలు
ఇంటర్ విద్యార్థులు : 2.20 లక్షలు
ఇంజినీరింగ్ విద్యార్థులు : 1.90 లక్షలు
డిగ్రీ, పీజీ విద్యార్థులు : 70 వేలు



ఆ ప్రయత్నం చేస్తున్నాయ్..

★ ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలకు కృషి జరుగుతోంది. వారంలో కనీసం 180 నిమిషాలు పిల్లలు మాట్లాడేలా విద్యార్థుల్ని ప్రొఫెసర్లు ప్రోత్సహిస్తున్నారు. ఒక అంశంపై వారు మాట్లాడిన ఆడియో, వీడియోలను అంతర్జాలం ద్వారా పరిశీలించి వారి నైపుణ్యాలకు పదును పెడుతున్నారు.

★ కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో నడిచే కేంద్రీయ విద్యాలయాలు, నవోదయలతో పాటు సీబీఎస్ఈ పాఠశాలల్లో భావవ్యక్తీకరణ నైపుణ్యాలకు పెద్దపీట వేస్తున్నారు.

భావ వ్యక్తీకరణ అంటే...

పదాలను.. వ్యాఖ్యలను ఉపయోగించి మాట్లాడమే కాదు శరీరంలో ఉన్న పంచేంద్రియాలను ప్రతి స్పందిస్తూ మన భావాన్ని ఎదుటివారు అంగీకరించేటట్లు చేసేదే భావ వ్యక్తీకరణ. నోరు, భాష ఎంత ముఖ్యమో జ్ఞానేంద్రియాలు కూడా ఇక్కడ అంతే ముఖ్యం. మనం పలికే పదాలు ఎదుటివారికి సూటిగా అర్థమై వారిని హత్తుకునేలా స్పష్టతతో ఉండాలి. మాట్లాడటంలో నైపుణ్యమే భావ నైపుణ్యం.

విద్యాలయాల్లో ఇలాచేస్తే...

★ తరగతి గదిలో 200 నుంచి 300 మంది విద్యార్థులుంటే ఒకరు ఇద్దరితో మాట్లాడిస్తే సరిపోదు. ప్రతి విద్యార్థి తన అభిప్రాయాన్ని చెప్పేలా గురువులు ప్రోత్సహించాలి. తరచూ వారితో మీరే గ్రామ సర్పంచి అయితే ఏం చేస్తారు.. ముఖ్యమంత్రి అయితే ఎలా వ్యవహరిస్తారు..? ఉపాధ్యాయుడైతే ఎలా పాఠాలు చెబుతారనే చిన్నచిన్న అంశాలను చెప్పి వాటిపై వారి మనోగతాల్ని మాటల రూపంలో ఆవిష్కరింపజేయాలి.

★ మహనీయులు, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాలు, ప్రసంగాలను విద్యార్థులకు వినిపించాలి. మలాలా, మార్టిన్ లూథర్ కింగ్, విప్రో నారాయణ, అజీం ప్రేమ్‌జీ, బిల్ గేట్స్, సుందర్ పిచాయ్, సత్య నాదెండ్ల, జుకర్‌బర్గ్ లాంటి నేటి.. నాటితరం ముఖ్యుల చైతన్య సందేశాలను వినిపించాలి. వారు తమ భావాల్ని ఎలా వ్యక్తీకరిస్తున్నారో పిల్లలకు వివరించాలి.

★ భావ వ్యక్తీకరణకు విధిగా ప్రాథమిక పాఠశాల దశ నుంచే మార్కులు కేటాయించాలి. చదవడం, రాయడం, మాట్లాడటం.. వీటిని ప్రతి విద్యార్థితో చేయించాలి.

★ పాఠశాలల్లో చిన్నపాటి డిబేట్‌లను నిర్వహించడంతోపాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి భావ వ్యక్తీకరణ పోటీలకు పిల్లల్ని తీసుకెళ్ళాలి.

కిరణ్ రాథోడ్ ముంబై ఐటీ కంపెనీలో ఉద్యోగం సాధించాడు. ఏడంకెల వేతనం. ఇంజినీరింగ్ చదువు పూర్తవ్వగానే అతడికి అంతర్జాతీయ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. దీంతో అతడి సంతోషానికి అవధుల్లేవు. అయితే ఆ కంపెనీ తనకింది స్థాయి ఉద్యోగులతో బాధ్యతలు నిర్వర్తింపజేయడం.. బృంద విజయాలపై అతడికి కొన్ని ప్రాజెక్టులను అప్పగించింది. భావ వ్యక్తీకరణ సక్రమంగా లేక ప్రాజెక్టుల్లో విజయాలు సాధించలేకపోయాడు. దీంతో అతడిని ఉద్యోగంలో నుంచి ఆ కంపెనీ తొలగించింది.

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 90 వరకు ఇంజినీరింగ్ కళాశాలలుండగా ఏటా సుమారు 25వేల మంది ఇంజినీరింగ్ పట్టాతో బయటకు వస్తున్నారు. వీరందరూ ఉపాధి, ఉద్యోగాల సాధనకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ చివరి అంకం వరకు వెళ్లి చాలా మంది వెనక్కు వస్తున్నారు. భావ వ్యక్తీకరణ లోపంతో 80 శాతం మందికి ఉద్యోగాలు రావట్లేదు. కంపెనీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వారు చెబుతున్న సమాధానాలు సరిగా ఉండట్లేదు. దీంతో కంపెనీలు వారికి ఉద్యోగం ఇవ్వడానికి ఇష్టత చూపించట్లేదు.

గడచిన సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు.. తెలుగు మాధ్యమ విభాగంలో మొదటి ర్యాంకు సాధించిన రోణంకి గోపాలకృష్ణ భావ వ్యక్తీకరణతో ఇంటర్వ్యూ చేసే వారిని ఎంతో ప్రభావితం చేశారు. 'అతడు ఏం మాట్లాడాడో తెలియదు కానీ భావం అర్థమైంది. అతడు మాట్లాడే మాటల్ని వింటే సమాజానికి ఏదో మంచి చేయాలనే ఆతృతభావం స్పష్టంగా కనిపించిందని' ఇంటర్వ్యూ చేసిన వారు వెల్లడించారు. మాటలకు ఉన్న విలువ ఇది.

- న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్

నేనొక్కటి కాదు... మూడు





ఉద్దండరాయునిపాలెంలో అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రదేశం పక్కనే ఓ భారీ వృక్షం ఉంది.. దీని కింద రెండు తాటిచెట్లు కూడా ఉన్నాయి. వృక్షం మొదలులో చూస్తే తప్ప కనిపించనంతగా అవి కలిసిపోయాయి.

- ఈనాడు, అమరావతి

వంతెన కింద పచ్చదనం

ఇది గుంటూరులో కంకరగుంట వంతెన. దీని కింద పచ్చదనాన్ని రమణీయంగా పెంపొందించారు. వ్యర్థాలు, చెత్త వేయడానికి వీలులేక పోవడంతో నగర వాసులు స్వచ్ఛమైన గాలిని పీల్చుతున్నారు. గతంలో ఇక్కడ చెత్త ఉండటంతో మంటలు వ్యాపించాయి. ఇలా ప్రతి వంతెన కింద కూడా పచ్చదనాన్ని పెంపొందిస్తే ఆహ్లాదకరంగా ఉంటుంది.

- ఈనాడు, గుంటూరు



ఎక్కడ నుంచైనా

చదువుకోవచ్చు!

నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటున్న ఏజీఎస్‌జీఎస్ కళాశాల గ్రంథాలయం



అంతర్జాల సాయంతో చదువుకుంటున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, ఉయ్యూరు

ఉయ్యూరులోని ఏజీఎస్‌జీఎస్ ఎయిడెడ్ కళాశాలలోని గ్రంథాలయం నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ముందువరుసలో ఉంది. దీనివల్ల అటు విద్యార్థులు, అధ్యాపకులు, మరోవైపు ప్రజలకు సైతం విజ్ఞానాన్ని అందిస్తోంది. అత్యంత నూతన సాంకేతిక విధానం 'వెబ్ ఆన్‌లైన్ పబ్లిక్ యాక్సెస్ కేటలాగ్'. స్టాటిక్ ఐపీ సంఖ్య ద్వారా ఎక్కడి నుంచైనా కావాల్సిన పుస్తకాన్ని చదువుకునే వీలుంటుంది. ఓపెన్ యాక్సిస్ విధానం ద్వారా పాఠకులకు సేవలను ఉచితంగా వేగంగా లభ్యమవుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ సమాచారాన్ని పొందగలిగే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దడంతో దీనికి చక్కని స్పందన లభిస్తోంది.

ఈ కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులు మొత్తం రెండు వేల మంది ఉన్నారు. 200 మంది అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారు. 41 విద్యాంశాలకు సంబంధించి 31,868 పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. 13 పత్రికలు, 60 మ్యాగజైన్‌లు, 7 కంప్యూటర్లు ఉన్నాయి. ఉచితంగా నెట్ సౌకర్యం కల్పించారు. నెట్ వర్క్ రిసోర్స్ సెంటర్ ద్వారా నిత్యం విద్యార్థులు లాగిన్ అయి పుస్తకాల్ని సద్వినియోగించుకుంటారు. ఇటీవల నాక్ గ్రేడింగ్ కోసం వచ్చిన యూజీసీ బృందం ఇక్కడి గ్రంథాలయం, అందులోని సాంకేతికాంశాలను పరిశీలించి కితాబిచ్చింది.

వెబ్ ఒపాక్ విధానంలో.. ఓపెన్ యాక్సిస్ విధానం ద్వారా ఇప్పటి వరకు గ్రంథాలయంలోని ర్యాక్‌ల్లో నుంచి పుస్తకాల్ని సేకరించి చదువుకునే వారు. అలాకాకుండా ఆన్‌లైన్ పబ్లిక్ యాక్సెస్ కేటలాగ్(వెబ్ ఒపాక్) విధానం ద్వారా కళాశాల కేటలాగ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు, పీజీ స్కాలర్లు, అధ్యాపకులు, బయటి ప్రజలు ఎవరైనా సులభంగా పుస్తకాల వివరాలు ఎక్కడి నుంచైన తెలుసుకోగలరు. కళాశాల గ్రంథాలయం స్టాటిక్ ఐపీ నంబరు హెచ్‌టీటీపీ://117.211.169.150ను బ్రౌజ్ చేసి కళాశాల లైబ్రరీ కేటలాగ్‌లోని సెర్చ్ ఆప్షన్ ద్వారా పుస్తకాలు వివరాలు చూడవచ్చు. స్టాటిక్ ఐపీ నంబరు బీఎస్ఎన్ఎల్ నుంచి ప్రత్యేక అనుమతితో పొందారు.

అందుబాటులోని అంశాలు.. యూజీసీ నిర్వహించే ఎన్‌లిస్ట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు కళాశాలకు కేటాయించిన యూజర్ నేమ్, పాస్‌వర్డు ద్వారా ఆన్‌లైన్‌లో 90 లక్షల పుస్తకాలు, 6 వేలు జాతీయ, అంతర్జాతీయ మాస పత్రికలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకరం ఉంది. లైబ్రరీ బ్లాగ్ స్పాట్ సౌకర్యంతో విద్య, ఉద్యోగ సమాచారం సీజీసీ కేరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ కేంద్రంతో అనుసంధానంతో ఉంటుంది. సోల్ అను సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి గ్రంథాలయాన్ని ఆధునికీకరించారు. పుస్తకాలకు బార్ కోడింగ్ లేబుల్స్ వేసి తక్కువ సమయంలో పుస్తకాల్ని అందిస్తున్నారు. అతితక్కువ ఖర్చుతో జిరాక్సు సౌకర్యం కల్పించారు. విద్యార్థులు తమ రోల్ సంఖ్య, అధ్యాపకులు ఫోను నంబరు ద్వారా వారి ఖాతాలోని పుస్తకాల వివరాల్ని ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే వీలు కల్పించారు.

విద్యార్థులకు బార్ కోడెడ్ ఐడీలు..



విద్యార్థులకు బార్ కోడెడ్ ఐడీలు అందజేశాం. చెర్‌ఇన్‌చెక్ అవుట్ పద్ధతిలో పుస్తకాలిస్తాం. కళాశాల కేటలాగ్ ఇంటెర్నెట్‌తో అనుసంధానం చేయడం వల్ల ఎవరైనా సులభంగా పుస్తకాల వివరాలను గ్రంథాలయానికి రాకుండా ఎక్కడి నుంచైనా తెలుసుకునే అవకాశం కల్పించాం. ఇందుకు సాంకేతిక సాయాన్ని బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది.

- ఎం.సోమయ్య, కళాశాల గ్రంథాలయ పాలనాధికారి

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Prime Auto ★ Used Cars Show Room Dr. NTR Health University Road, NH5, Ramavarappadu Ring, Vijayawada. ✆ 95501 22233, 0866 - 2452227/8.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB స్లపయర్స్‌కు సువర్ణ అవకాశం. 20% తో DOB కి ఆల్టనేట్ (20% అధికమైన) ప్రొడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

BUSINESS OFFER

Data Entry new Project available with High Payout & Long Term Contract Min 5- Systems & Office setup Mandatory ✆ 9849978524.

Best Investment Plan More Security and More Profit Clear details, Patamata, VJA ✆ 92950 56143, 92950 57143.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥పై॥, ✆ 97054 98444.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

EDUCATION

అతి తక్కువ ఫీజుతో 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, M.Phil, PHD, Eligible for All Govt Jobs. న్యూలైఫ్ ఇనిస్టిట్యూట్ 4/7 బ్రాడీపేట గుంటూరు. అడ్మిషన్ గైడెన్స్ ✆ 92480 10203

ప్రభాస్ కాలేజ్ VJA: Distanceలో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-17. ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

DISTANCE EDUCATION

ఆంధ్రా యూనివర్సిటీ (స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఎగ్జామ్స్ - 2017. శ్రీ సుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. ✆ (0866) 2491722, 92464 73036, కలిదిండి, కృష్ణాజిల్లా. ✆ (08677) 23036.

FINANCIAL SERVICES

INSURANCE

LIC Jeevan Akshay Plan Closing Very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheem, T.Y.Gupta. ✆ 98855 81774.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయి జ్యోతిష్యాలయం జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేదికాదు. పుట్టుకతో వచ్చిన హస్త నుదుటిరేఖలు (తలరాతలు) బట్టిచెప్పేదే జ్యోతిష్యం. స్త్రీ/పురుష సంప్ర: 87905 74488.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

REAL ESTATE

FLAT FOR SALE

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

VJA అశోక్‌నగర్ టైమ్‌హాస్పిటల్ దగ్గర E/F 3BHK ఫ్లాట్ & గన్నవరం To బీబీగూడెం రోడ్ దగ్గర 300గ॥ స్థలం అమ్మకం / అద్దెకు కలవు. ✆ 99599 28617.

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 ల॥ నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

1 BHK Flat, 450 SFT ఎ @ రైల్వేస్టేషన్‌కు 1.5 KM దూరంలో, అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. Contact: Dr.Racky: 9885335459

HOUSE FOR SALE

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

LAND FOR SALE

రామవరప్పాడు బైపాస్ ఆంధ్రజ్యోతి ఆఫీస్- ముస్తాబాద్‌కి మధ్యలో 1/2 ఎకరం పొలం అమ్మకం. ✆ 94418 26716.

PLOT FOR SALE

హనుమాన్‌జంక్షన్ వేలేరు ఆదిత్య గ్రూప్ ఆఫ్ వెంచర్‌లో 167 గ॥ రెండు ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 73063 15051.

కృష్ణాజిల్లా, అమరావతికి దగ్గర, కంచికచర్ల సమీపములో చ.గ. 2000/- రూ. నుండి పూర్తి డవలప్‌మెంట్స్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ Reg. ✆ 81431 13399.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96031 45395.

4 **లక్షలతో** ప్లాటు కొనండి. నెలకి రూ. 1000/- అద్దె పొందండి. రాజధానికి, హైవేకి, రింగ్‌రోడ్డుకి దగ్గర్లో. (నో బ్రోకర్స్) ✆ 99666 41969.

పోరంకి ప్రజల అభిరుచికి అనుగుణంగా నిర్మాణరంగంలో 20 సం॥లు అనుభవం గల ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో ప్రజల మన్ననలు పొందిన వెంచర్లలో ఇండిపెండెంట్ హౌస్, అపార్ట్‌మెంట్స్, ఖాళీ స్థలములు కలవు. ✆ 99592 22575.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

PROPERTY FOR SALE

No: 41-1/5-89/1a, 3Flrs Bldg, 900 sq.ft, Indira Clny, Klanka, VJA-13 09686346573/ 8330953528 Cost: 35 Lac Rents: 10K/M

TO-LET

3 BHK (3300 S.Ft) Duplex House for Rent. Opp: Tripuraneni Habitat Old 5-13, Bus Root. Cont: 94418 52539.

పోరంకి, సాలిపేటరోడ్, చైతన్య కాలేజి దగ్గర. S.V.G. నందు ఇండిపెండెంట్‌హౌస్ 2 B/R (No 21). కార్‌పార్కింగ్, గేటెడ్ కమ్యూనిటి అద్దెకు ✆ 94411 95128, 2555171.

కనకదుర్గమ్మ వారధి దాటిన తర్వాత తాడేపల్లి, పాతూరు రోడ్డు, అతిధి ఎన్‌క్లేవ్ నందు 3 B/R ఫ్లాట్ వుడ్‌వర్క్ కార్‌పార్కింగ్, జనరేటర్‌తో అద్దెకు కలదు. ✆ 91107 46843.

JOBS

Female సేల్స్ ప్రమోటర్స్, Benzcircleలో Home అప్లయన్సెస్ షోరూంకు కావలెను. జీతం: 8 to 12,000, Age: Below 30 Y, Inter. ✆ 73311 73685.

Wanted Sales Representatives for Selling Tractors in Nandigama, Jaggaiahpeta & Nuziveedu Surroundings. Salary+ Incentives Rs. 25,000/- Walk-in- Interview from 17th - 22nd, Aug. 17 between 10 AM - 1 PM. & 4 PM - 6 PM. at Rao Sons Agencies, Beside Raj Yuvaraj Theatre, Gandhinagar, VJA-3 ✆ 2572535, 98484 07877.

Urgently Required Telecallers for US BPO Callcenter. For Night Shifts. Sal: 8 - 12K+ Incentives. ✆ 94405 85362, 90003 27083.

Urgent Openings for Leding Telecom Company in Vijayawada Retention Executive (Field) Retention Executive (Office) ✆ 98850 18603.

Wanted Mother Teachers and Maths, Urdu, English Primary Teachers Exp & Spoken English Must. Vowel Technol School. ✆ 83670 19222, 83670 19333.

Solar Shoppe Governerpet Req. Direct Markt. Exe. with Bike & Tellecallers wtih Computer Skills Exp/ Freshers ✆ 8885064101/ 8885064103.

Wanted Delers (System Operator) in Reputed Stock Broking Company B.N.Rathi Securities Ltd. ✆ 96661 66407, 96406 42623.

Wanted Telecallers (F) for Idea Telecom. Having System Knowledge. Qul: Inter/ Degree. ✆ 98480 08022.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishore-gopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572916.

శ్రీరామయ్య మెస్ నందు వెజిటేరియన్ వంటచేయుటకు వంట మాస్టరు కావలెను. (జీతం: 12,000) & ఎలక్ట్రీషియన్ కావలెను. (జీతం: 10,000 + భోజనం) ✆ 92464 01797.

బావాజీపేటలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, జీ: 9 వేలు 4 W/Off 9 గం॥ డ్యూటీ, వ: 22-45, 10th P/F 1st కే శాలరీ. ✆ 97001 39558, 73960 62532.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన అభ్యర్థులు కావలెను. శాలరీ & ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. ✆ 91000 83333.

Kotak Bank అనుబంధ సంస్థలో మేనేజర్స్, టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వ: 27 to 60 Yrs. జీతం + ఇన్సెంటివ్స్ 50 వేలు వరకు. ✆ 80087 29735.

Track on కొరియర్స్ గాంధీనగర్‌లో పనిచేయుటకు పికప్ బాయ్స్ పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా చేయుటకు కావలెను. ✆ 95151 13991.

ప్రముఖ షాపునందు ఆటోలో సరుకులు డెలివరి ఇవ్వడానికి (సరుకులు మోస్తూ) లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను. విద్యాధరపురం, VJA. ✆ 90307 84069.

గుడివాడ, కోడిగుడ్లషాపులో పనిచేయుటకు 10th చదివిన యువకుడు కావలెను. సంప్ర: 70957 52255.

హోటల్ సంతోష్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్టులు, సూపర్‌వైజర్స్ కావలెను. హోటల్ సంతోష్, బిగ్‌బజార్ ఎదురు సందు, గవర్నర్‌పేట, VJA-2. ✆ 0866- 2572714.

రిసెప్షనిస్ట్ కావలెను: సూర్యారావుపేటలోని స్కిన్ క్లినిక్‌లో పనిచేయుటకు ఇంటర్ పాసైన యువతి కావలెను. వెంటనే సంప్రదించగలరు. ✆ 99484 86858.

డేటాఎంట్రీలో అనుభవంగల లేడీ అకౌంట్స్ అసిస్టెంట్ విజయవాడ, పటమటలంకలో పనిచేయుటకు కావలెను. సంప్ర: 85230 31555.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కాశీయాత్ర, కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం, గయ 9 రో॥ వ॥భో॥ 6000/- Oct-2 రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 8రో॥ 6200/- వ॥భో॥ 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 7674806567

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజధానికి గొల్లపూడి ముఖద్వారం



భూమి పూజ చేస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: అమరావతి రాజధానికి గొల్లపూడి గ్రామం ముఖద్వారంగా మారుతుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడి వన్ సెంటర్‌లో కౌసల్య రెసిడెన్సీ ప్రీమియం అపార్టుమెంట్ల నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ అమరావతి రాజధానిని కలిపేలా గ్రామానికి సమీపంలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. త్వరలో పనులు ప్రారంభించి నెలల వ్యవధిలోనే పూర్తి చేస్తామన్నారు. ఫలితంగా పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా అపార్టుమెంట్ల నిర్మాణం సాగాలని, మరిన్ని భవనాల నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థల యజమానులు జవ్వాది నాగభూషణం, కుటుంబసభ్యులు, బిల్డర్ చింతల రాంబాబు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, గ్రామ సర్పంచి సాధనాల వెంకటేశ్వరమ్మ, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్, నేతలు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్‌లో జిల్లాకు పతకాల పంట



పతకాలు సాధించిన క్రీడాకారులతో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏవీ రాజు, ఎస్‌కేఎల్‌పీ శాస్త్రి, కోచ్, మేనేజర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కాకినాడలో ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన తొలి రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పలువులు జిమ్నాస్టులు పతకాలు కైవసం చేసుకున్నారని జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి ఎస్‌కేఎల్‌పీ శాస్త్రి తెలిపారు. అండర్-10 బాలికల విభాగంలో ఎస్.ఐశ్వర్య, ఎస్.కీర్తన, కె.సూర్యకళ, కె.సరయు, సీహెచ్ ఆశ్రితలతో కూడిన జట్టు టీమ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా వ్యక్తిగత విభాగంలో ఎస్.ఐశ్వర్య ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, బ్యాలెన్సింగ్ బీమ్, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి, ఎస్.కీర్తన ఫ్లోర్ ఎక్సర్‌సైజులో రజతం, బ్యాలెన్సింగ్ బీమ్‌లో కాంస్యం, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. అండర్-10 బాలుర వ్యక్తిగత విభాగంలో డి.అరవింద్ దత్తా టేబుల్ వాల్ట్‌లో కాంస్యం, సీనియర్ బాలికల వ్యక్తిగత విభాగంలో ఎస్‌కేయాసిన్ టేబుల్ వాల్ట్‌లో పసిడి, ఫ్లోర్ ఎక్సర్‌సైజులో రజతం, బ్యాలెన్సింగ్ బీమ్‌లో కాంస్యం, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాలు సొంతం చేసుకోగా.. కె.లతాశర్వాణి అన్‌ఈవెన్ బార్స్‌లో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్ పి.అంజనాదేవిని జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షుడు ఏవీరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారని ఆయన తెలిపారు.

సి.భరత్, ఐ.శశికుమార్, బి.మధు, అండర్-20 కేటగిరీలో ఎస్ఎస్‌వీ రోహిత్, సీహెచ్ అశోక్‌కుమార్, నవీన్‌బాబు, జి.రవిచంద్, డీవీ సుబ్బారెడ్డి, ఎ.మునేంద్రకుమార్, బి.గోపి, ఎం.పవన్ కల్యాణ్, డి.సాయికుషాల్, డి.వికాస్, రహీం బాజి, జి.శివాజీ, పి.మురళీకృష్ణ, ఎం.నాగభూషణం, కె.కిషోర్, ఎ.ఏడుకొండలు, డి.శ్రీకాంత్, ఆర్ఆర్‌వీ అర్జున్, బి.రాహుల్ కుమార్‌లు ఎంపికయ్యారు. ఈ జట్టుకు శాయ్ అథ్లెటిక్ కోచ్ డీఎన్‌వీవినాయక్‌ప్రసాద్ శిక్షకునిగా, మూలపాడు జడ్పీహెచ్ స్కూల్ వ్యాయామోపాధ్యాయుడు జి.గురునాథం మేనేజరుగా నియమితులయ్యారు.

19న జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్‌ను పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీవీ రామారావు, ఎల్.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం నగరంలోని యోగా సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎనిమిదేళ్ల నుంచి 35 ఏళ్లు పైబడిన బాలబాలికలు, స్త్రీ, పురుషులకు ఏడు కేటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 9వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తిరుపతిలో నిర్వహించే 42వ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు శ్రీలంకలో జరిగిన యోగా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరపాలక సంస్థ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన నగర మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో యోగా శిక్షకులు జి.సూర్యచంద్రకుమారి, కె.సాయిబాబు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న



గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి వడ్డే, ఎమ్మెల్సీ వైవీబీ

ఉయ్యూరు: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతులచ్చన్న అని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక గౌతులచ్చన్న సేవా సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు కాగిత కొండా నేతృత్వంలో జరిగిన గౌతు లచ్చన్న జయంతి వేడుకల్లో వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పలగాని సుధాకర్ రాష్ట్ర ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ గురుమూర్తిలు పాల్గొని లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు.

రాజధాని నిర్మాణంలో స్థానికులకు అవకాశం కల్పించాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: నవ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణంలో స్థానికులకు అవకాశాలను కల్పించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భాజపా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. నూతన రాజధాని అమరావతి గ్రామాల్లో భాజపా నాయకులు బుధవారం పర్యటించారు. రాజధాని ఏర్పడిన తర్వాత 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వారు పరిశీలన జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తుళ్లూరులో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి రైతులు ఎంతో ఉదారంగా భూములను ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం కూడా రైతుల సమస్యలను అదేవిధంగా పరిష్కరించాలని కోరారు. ప్రపంచ స్థాయిలో జరుగుతున్న రాజధాని నిర్మాణ పనులు ఎంతో బాగున్నాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలోని విద్యాసంస్థలు అమరావతికి చేరడం శుభపరిణామమని చెప్పారు. ఇప్పటిదాకా భూములపై ఆధారపడి జీవనాన్ని గడుపుతూ వచ్చిన కూలీలను ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వంపై ప్రధాన బాధ్యత ఉందని చెప్పారు. భూమిలేని నిరుపేదలకు నెలనెలా పంపిణీ చేసే రూ.2,500ల అమరావతి పింఛనుతోపాటు వారికి వృత్తిశిక్షణలో నైపుణ్యాన్ని అందించి అమరావతి నిర్మాణంలో వారిని భాగస్వాములు చేసినప్పుడు తగిన ఉపాధి అవకాశాలు ఎంతోఏర్పడతాయని చెప్పారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ సీనియర్ నాయకుడు శేషగిరిరావు మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లోని కూలీలకు గుర్తింపు కార్డులు అందజేసి వారికి ఉపాధిని కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మౌళిక వసతుల కల్పన ఛైర్మన్ లక్ష్మీపతి, తాడికొండ నియోజకవర్గం భాజపా ఇన్‌ఛార్జి తొండెపు రామశివగుప్తా, గుంటూరు జిల్లా కిసాన్‌మోర్చా మాజీ అధ్యక్షుడు కొమ్మినేని సత్యనారాయణ, తుళ్లూరు మండల భాజపా అధ్యక్షుడు మార్త నరేంద్రబాబు, ఉపాధ్యక్షుడు తాళ్ళూరి వీరయ్య చౌదరి, కొలసాని సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన నాయకులు

నేడు డీఎంఏ ఎదుట మహాధర్నా

నగరపాలక సంస్థ(గుంటూరు): మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం పురపాలక శాఖ సంచాలకులు(డీఎంఏ) కార్యాలయం ఎదుట మహాధర్నా జరుగుతుందని ఫ్యాప్టో జిల్లా నాయకులు హనుమంతరావు, రామచంద్రయ్య, బుర్రయ్య, ఛాంద్‌బాషా, సాంబయ్య, విజయానంద్‌లు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పురపాలక శాఖ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తాత్సారం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఆందోళనకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. తెలుగుకు సమాంతరంగా ఆంగ్ల మాధ్యమం కొనసాగించాలని, పదోన్నతులు కల్పించాలని తదితర 20 రకాల సమస్యల పరిష్కారం కోరుతూ పలుమార్లు వినతులు ఇచ్చి నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. మహాధర్నాకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలకు గోరంట్ల ఇన్నర్ రింగురోడ్డులో డీఎంఏ కార్యాలయం వద్ద ధర్నా ప్రారంభమౌతుందన్నారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.హృదయరాజు తదితరులు పాల్గొనున్నారని తెలిపారు.

రైల్వేలో పరిశుభ్రతకు పెద్దపీట

రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: విజయవాడ రైల్వే స్టేషన్‌లో బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్ఎం ధనుంజయులు హాజరై రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంను శుభ్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుభ్రత పాటించడంలో దేశంలోనే విజయవాడ రైల్వే స్టేషన్ నాలుగో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం వేణుగోపాలరావు, సీనియర్ డీపీవో నెహేమియా, సీనియర్ డీఎస్సీ ఎస్.ఆర్.గాంధీ, సీనియర్ డీఈఈ వరప్రసాద్, స్టేషన్ సూపరింటెండెంట్ సురేష్, ఆర్పీఎఫ్ ఎస్సైలు రామయ్య, సందీప్, అన్ని విభాగాల అధికారులు, , రైల్వే పాఠశాల విద్యార్థులున్నారు.

గుంటూరు రైల్వే: భారతీయ రైల్వేలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్లు మండల రైల్వే అధికారి వీజీ భూమ తెలిపారు. స్వచ్ఛరైల్-స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను బుధవారం గుంటూరు రైల్వే స్టేషన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమ మాట్లాడుతూ రైల్లో ప్రయాణిస్తున్నా, స్టేషన్‌లో నిరీక్షిస్తున్నా అసౌకర్యమన్నది కలుగకుండా ప్రయాణికులకు సంతృప్తి పరిచేందుకు భారతీయ రైల్వే పలు చర్యలు చేపట్టిందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నగరంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఉద్యోగులు పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోతే ఎలాంటి దుష్ప్రభావాలు ఉంటాయో తెలియజేస్తూ ఉద్యోగులు ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆలోచింపజేసింది. ద.మ.రైల్వే సీఎండీ దొర, అదనపు మండల రైల్వే అధికారి రంగనాథ్, సీనియర్ డీఈఎన్(కోఆర్డినేషన్) సైమన్, సీనియర్ డీఎంఈ బాబూరావు, సీనియర్ డీపీవో శ్రీరాములు, సీనియర్ డీసీఎం ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




విజయవాడలో స్వచ్ఛభారత్ ప్రదర్శన, ప్లాట్‌ఫాంని శుభ్రం చేస్తున్న డీఆర్ఎం ధనుంజయులు, గుంటూరు ప్రదర్శనలో పాల్గొన్న డీఆర్ఎం వీజీ భూమ తదితరులు

18న అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

కృష్ణలంక: రాణిగారితోట సీపీఐ కార్యాలయంలో శుక్రవారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నగర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. రాణిగారితోటలో బుధవారం సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, బొక్కా ప్రభాకర్‌లతో కలసి ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ బ్యాంకుల కంటే అధిక వడ్డీని ఇస్తామని ఆశ చూపి లక్షలాది మంది ఖాతాదారుల నుంచి సంస్థ వేలాది కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేయడంతో ఖాతాదారులు అయోమయానికి లోనయ్యారన్నారు. సొమ్మును కట్టిన వారు ఆ మొత్తాల కోసం ఏజెంట్లను ఒత్తిడికి లోనయ్యేలా చేయడంతో సుమారు 50 మంది ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం జరిగేంత వరకు సీపీఐ సహకారంతో పోరాడతామని హెచ్చరించారు. నగరంలోని 14, 15, 16 డివిజన్లకు సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితులంతా సంబంధిత బాండ్లు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నకలు కాపీలతో రాణిగారితోటలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని సూచించారు.


సమావేశంలో పేరయ్య, వెంకటేశ్వర్లు, ప్రభాకర్

26 నుంచి ఆండ్రాయిడ్ చరవాణుల మెకానిజం సర్టిఫికెట్ కోర్సు

మాచవరం (సీతారాంపురం), న్యూస్‌టుడే : మాచవరంలోని ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ విభాగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మొబైల్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ల మెకానిజం, సాఫ్ట్‌వేర్ అంశాల్లో రెండు నెలల సర్టిఫికెట్ కోర్సును ఈనెల 26 నుంచి ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు కోర్సులో ప్రవేశానికి అర్హులన్నారు. రెండు నెలలపాటు సాగే ఈ కోర్సు రోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఉంటుందన్నారు.

నగరాల్లో ఈనాడు

విజయవాడ

మధ్యాహ్నం 12 గంటలకు ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫిట్‌మెంట్ సాధన కోసం లెనిన్ సెంటర్‌లో ధర్నా.

గుంటూరులో..

గుంటూరువారితోట, న్యూస్‌టుడే

ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ బస్టాండ్‌లో మినిబస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ.

ఉదయం 10 గంటలకు మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఫ్యాప్టో ఆధ్వర్యంలో డీఎంఏ కార్యాలయం ఎదుట ధర్నా.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

మల్లికార్జున మహా మండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 108 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : ఆగస్టు 22 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజిలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు కేటాయిస్తారు.

అర్జిత సేవలు : అక్టోబరు 16వ తేదీకి గురువారం జారీ చేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్‌కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాలి.

వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు ఆమోదించరు.

కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.22/25, టమాట రూ.38, బెండ రూ.18, పచ్చిమిర్చి రూ.16, కాకర రూ.12, బీర రూ.12, క్యాబేజి రూ.18, క్యారెట్ రూ.56, దొండ రూ.15, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.21, గోరుచిక్కుళ్లు రూ.18, దోస రూ.12, సొర రూ.6/5, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/6, ఆకు కూరలు కట్ట రూ.2, కంద రూ.24, బీట్‌రూట్ రూ.22, కీరదోస రూ.18, బీన్స్ రూ.56, క్యాప్సికమ్ రూ.46, నిమ్మ (డజను) రూ.14/12, కొత్తిమీర కట్ట రూ.5/9, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.66. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.



నేనే రాజు నేనే మంత్రి.. అన్నపూర్ణ, అలంకార్, వెంకటస్వర్ణ ప్యాలెస్, శ్రీనివాసమహల్, నీలిమ, రాంగోపాల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, సౌమ్య, జయరాం, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, శకుంతల, నవరంగ్, రాజకుమారి, స్వాతి, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), బాలాజీ సినీవిల్లా (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **గౌతమ్‌నంద..** వెంకటేశ్వర ప్యాలస్, **నక్షత్రం..** వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), **లై.., నేనేరాజు నేనే మంత్రి, జయ జానకి నాయక..** రవీంద్రసినిమాస్ (పాయకాపురం), **ఫిదా..** కపర్ధి, స్వర్ణప్యాలెస్, రామకృష్ణ, **యోగి..** కళ్యాణచక్రవర్తి,

జి3 - రాజ్, యువరాజ్: ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై.

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, లై

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, The Emoji Movie

Y. Screens: (బస్టాండ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి

సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

చందాపురం(నందిగామ), న్యూస్‌టుడే: సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి ఈ నెలాఖరులో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు నాయకులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని చందాపురంలో బుధవారం మార్కెట్ యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావును కలిసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబాబుల్ రైతుకు గిట్టుబాటు ధర అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్పీఎం కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన రూ. పది కోట్ల బకాయిలపైన మంత్రి లోకేష్‌తో మాట్లాడామని చెప్పారు. కర్మాగారం యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, వారి వద్ద బకాయిలు వసూలు చేయిస్తామన్నారు. ఎత్తిపోతల పథకాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా అయ్యేలా చేస్తామన్నారు. వాటికి మరమ్మతులు ఉంటే చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గత 24 ఏళ్లుగా తెదేపాకు అంకితభావంతో విధేయతతో, నిజాయతీగా సేవలందించడం వల్లే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావును గుర్తించి యార్డు ఛైర్మన్‌గా నియమించారన్నారు. సుబాబుల్ రైతులకు అండగా ఉండాలని, నిజాయితీతో, వినయంగా పని చేయాలని ఛైర్మన్‌ను సూచించారు. నందిగామ మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతతో, సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటించి అన్ని సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కష్టపడి పని చేస్తేనే ప్రజలు గుర్తిస్తారని లేకపోతే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పద్మావతి, వైస్‌ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, ఎంపీపీలు పాటిబండ్ల జయపాల్, ప్రశాంతి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మేకల సుధాకర్, కొండూరు వెంకటరమణ, డీఎస్పీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చందాపురంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంత్రి ఉమామహేశ్వరరావు

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 19 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టును జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి నంబూరి నాగేశ్వరరావు గురువారం వెల్లడించారు. ఈనెల 14న నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభగల అథ్లెట్లను జిల్లా జట్టుకు ఎంపిక చేశామన్నారు.

బాలికల విభాగం.. అండర్-14 కేటగిరీలో ఇ.రితిక, ఎం.జ్యోతిక, ఎం.హారిక, త్రివేణి, ఎస్.నాగధాత్రి, ఆర్.భాగ్యలక్ష్మి, అండర్-16 కేటగిరీలో జీఎన్‌వీఎస్ఎస్ మౌనిక, జె.విజయలక్ష్మి, ఎం.బిందులత, ఎం.తేజశ్రీ, కె.సంగీత, ఎం.సాయిహర్షిత, బి.గాయిత్రి, టి.లిఖిత, బి.సుజాత, ఎం.నాగమణి, యు.సుష్మ, ఎన్.తెరిస్సా, ఎం.అనూష, పి.లోకేశ్వరమ్మ, జి.త్రివేణి, మేఘన, అండర్-18 కేటగిరీలో బి.లహరి, ఎం.స్వప్న, డి.జ్యోతికశ్రీ, వై.నాగాంజలి, బి.మాధవి, ఎం.వెంకటశిరీష, వై.సంధ్యారాణి, బి.సుప్రియ, ఎన్ఎన్ఆర్ అపూర్వ, యు.సుష్మ, బి.బిందు, పి.త్రివేణి, ఎం.మనీష, అండర్-20 కేటగిరీలో బి.భవానీయాదవ్, పి.ఆదిలక్ష్మి, ఎస్‌డీబాజీబీ, జె.సమత, యు.రూప, ఎ.నాగ అమూల్య, యు.గాయిత్రి, ఎన్.సాయి ప్రియాంక, బి.లక్ష్మీప్రసన్నలు ఎంపికయ్యారు. ఈ జట్టుకు కోచ్‌గా జె.వరలక్ష్మి, మేనేజరుగా కృష్ణకుమారి నియమితులయ్యారు.

బాలుర విభాగం.. అండర్-14 కేటగిరీలో ఆయుష్ రాజ్, ఎ.వెంకటేష్, వై.జశ్వంత సాయి, ఎం.రవితేజ, ఆర్ఎస్ శ్రీనివాస్, అండర్-16 కేటగిరీలో బి.భరత్, బి.దుర్గారావు, వీకే విశాల్, వి.ఆదిత్య సాయి, కె.గోపాలకృష్ణ, కె.వెంకటరావు, ఆర్.వెంకటేష్, ఆర్‌వైబీఎన్ అంకారావు, సీహెచ్ దయవర్ధన్, టీఎల్‌గురునాథం, పి.గోపి, ఎం.సాయి, అండర్-18 కేటగిరీలో ఎస్‌కేఎండీ షరీఫ్, ఎ.రాజేష్, శాంతారావు, ఎస్.ప్రేమ్‌కుమార్, పి.యశ్వంత్ కల్యాణ్‌కుమార్, డి.చాంద్ బాషా, ఆర్.అశోక్, టి.పవన్, వై.విజయ్, పి.నరేష్, ఎస్.గణేష్, ఆర్.దిలీప్‌కుమార్, పి.శివకుమార్, ఎన్.బోసుబాబు, పి.నరేష్, కె.ప్రభాకర్, సాయిమణికంఠ, ఆర్.రత్నసుకేష, డి.వికాస్, ఎన్.మహేష్, సి.భరత్, ఐ.శశికుమార్, బి.మధు, అండర్-20 కేటగిరీలో ఎస్ఎస్‌వీ రోహిత్, సీహెచ్ అశోక్‌కుమార్, నవీన్‌బాబు, జి.రవిచంద్, డీవీ సుబ్బారెడ్డి, ఎ.మునేంద్రకుమార్, బి.గోపి, ఎం.పవన్ కల్యాణ్, డి.సాయికుషాల్, డి.వికాస్, రహీం బాజి, జి.శివాజీ, పి.మురళీకృష్ణ, ఎం.నాగభూషణం, కె.కిషోర్, ఎ.ఏడుకొండలు, డి.శ్రీకాంత్, ఆర్ఆర్‌వీ అర్జున్, బి.రాహుల్ కుమార్‌లు ఎంపికయ్యారు. ఈ జట్టుకు శాయ్ అథ్లెటిక్ కోచ్ డీఎన్‌వీవినాయక్‌ప్రసాద్ శిక్షకునిగా, మూలపాడు జడ్పీహెచ్ స్కూల్ వ్యాయామోపాధ్యాయుడు జి.గురునాథం మేనేజరుగా నియమితులయ్యారు.

ఖోఖో రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ప్రసాద్

గుడివాడ, న్యూస్‌టుడే : ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ఎస్పీఎస్ స్కూల్ పీఈటీ మడకా ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆయనను నామినేట్ చేసింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రసాద్‌ను ప్రధానోపాధ్యాయుడు షేక్ జానీ సాహెబ్, ఉపాధ్యాయులు కె.పార్వతి, లతారాణి, కృష్ణజా, సునీత,నాగలక్ష్మి, కృష్ణ శ్రీనివాస్ దస్తగిరి కిశోర్ తదితరులు పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించారు.



మడకాప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎస్పీఎస్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం

20న జిల్లా ఈత పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగరపాలక సంస్థ ఈత కొలనులో జిల్లా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌తో పాటు జిల్లా జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి ఐ.రమేష్ తెలిపారు. గ్రూపు-1, సీనియర్ కేటగిరీ క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 17వ తేదీ లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఛాంపియన్‌షిప్‌లో మెరుగైన ప్రతిభ ప్రదర్శించిన అథ్లెట్లను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 10వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందోబ్రహ్మ రిపీట్

01:15 డీజే రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందోబ్రహ్మ

10:15 డీజే

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)

బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).

విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పాలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.60 లక్షల విరాళం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని 30 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు తమ వంతు సాయంగా స్వయం సహాయ సంఘాల సభ్యులు రూ.60 లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈక్రమంలో సదరు సమ్మతి పత్రాన్ని బుధవారం రాత్రి నగరంలోని విడిది కార్యాలయంలో కలెక్టరు బి.లక్ష్మీకాంతంకు డీఆర్‌డీఏ పీడీ డి.చంద్రశేఖరరాజు అందజేశారు. విజయవాడ గ్రామీణ మండలం గొల్లపూడి టీటీడీసీలో ఇటీవల నిర్వహించిన జిల్లా సమాఖ్య సమావేశంలో ఒక్కో సభ్యురాలు రూ.10లు చొప్పున విరాళం ఇవ్వడానికి తీర్మానం చేశారు. దీని ప్రకారం జిల్లాలో 6 లక్షల మంది సభ్యులున్నారు. వీరిచ్చే విరాళం మొత్తం రూ.60 లక్షలు అవుతుంది. ఈనేపథ్యంలో సదరు విరాళాల సమ్మతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు. జిల్లాలో 177 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించే ప్రక్రియను ప్రారంభించారు. ఒక్కో భవనానికి రూ.7 లక్షల మేర వ్యయం కానుంది. రూ.5 లక్షలను ఉపాధి హామీ పథక నిధుల నుంచి మంజూరు చేస్తుండగా, మిగతా రూ.2 లక్షలను దాతలను స్వీకరించేలా నిర్ణయించారు. ఈక్రమంలో 30 భవనాల నిర్మాణాలకు మొత్తం రూ.60 లక్షలు ఇచ్చేలా స్వయం సహాయ సంఘాల వారు ముందుకు రాగా వీరిని కలెక్టరు ప్రశంసించారు. సమ్మతి పత్రం అందజేసిన కార్యక్రమంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణకుమారి,గనుల శాఖ ఏడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.



రూ.60 లక్షల విరాళ సమ్మతి పత్రాన్ని కలెక్టరు లక్ష్మీకాంతంకు అందజేస్తున్న అధికారులు చంద్రశేఖరరాజు, వేణుగోపాలరెడ్డి, హరీష్, కృష్ణకుమారి తదితరులు

సింగిల్ విండో కౌంటర్‌ను ఏర్పాటు చేయండి



కలెక్టర్‌ను సత్కరించిన విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

పటమట: గణపతి నవరాత్రుల అనుమతులకు సింగిల్ విండో కౌంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర్ సభ్యులు.. కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను కోరారు. ఈనెల 11న నిర్వహించిన సమీక్ష సమావేశంలో కార్పొరేషన్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పోలీసు పర్మిషన్ల కోసం గత అనేక సంవత్సరాలు నుంచి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పందిరి నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, అన్ని అనుమతులు ఒకే చోట లభించేలా సింగిల్ విండో కౌంటర్ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఏర్పాటు చేసి గణపతి నవరాత్రుల నిర్వాహకులకు సహకరించాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర్ సభ్యులు జీడీవీ ప్రసాద్, వి.దుర్గాప్రసాద్, లక్ష్మీ, ఎన్.శివాజీ, పి.రాఘవరాజులు కలెక్టర్‌కు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు.

నేటి నుంచి ఎల్ఐసీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు

విజయవాడ క్రీడలు: నగరంలోని దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి రెండు రోజుల పాటు దక్షిణ మధ్య భారత జోనల్ స్థాయి బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహిస్తామని జాతీయ జీవిత బీమా సంస్థ మార్కెటింగ్ మేనేజర్ డీఆర్‌డీఎం శివరాం తెలిపారు. బుధవారం నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ ఎల్ఐసీ 61వ సంవత్సరంలో మరింత వృద్ధిలో ఉంద న్నారు. పట్టాదారులకు నిరంతరం మెరుగైన సేవలను అందిస్తూనే ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఏటా బ్రాంచి స్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది దక్షిణ మధ్య భారత పోటీలను జాతీయ సంస్థ మచిలీపట్నం డివిజన్‌కు కేటాయించిందన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని 17 ఎల్ఐసీ డివిజన్ స్థాయి నుంచి 66 మంది క్రీడాకారులు తలపడతారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు అఖిల భారత స్థాయి ఎల్ఐసీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈనెల 17వ తేదీ ఉదయం జరిగే ప్రారంభ సభకు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నల్లపరాజు బంగార్రాజు, శాప్ అధికారి పి.రామకృష్ణ, సౌత్ సెంట్రల్ జోన్ రీజనల్ మేనేజర్ కేవీవీ నరసింహం అతిథులుగా హాజరవుతారన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పీ అండ్ ఐఆర్ మేనేజర్ ఎన్.తారకరామ్, సేల్స్ మేనేజర్ బీఎస్ చక్రవర్తులతో కలిసి ఆయన పోటీల బ్రోచర్‌ను విడుదల చేశారు.



క్రీడా పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు డీఆర్‌డీఎం శివరాం, తారకరామారావ్, చక్రవర్తి

హమ్మయ్య ! ట్యాబ్‌లు వచ్చాయి



ట్యాబ్

గంపలగూడెం, న్యూస్‌టుడే: జిల్లాలో గతేడాది నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ట్యాబ్‌లు అందజేయనుంది. జిల్లాలోని 50 మండలాలకు చెందిన 320 మంది విద్యార్థుల వరకు 'లెనోవా' సంస్థకు చెందిన ట్యాబ్‌లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం లెనోవా సంస్థ ట్యాబ్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సరఫరా చేయగా అక్కడ నుంచి మండల వనరుల కేంద్రాలకు చేరాయి. మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారులు సదరు విద్యార్థులకు అందజేస్తారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తోంది. 2015లో మార్చిలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ వంతులైన విద్యార్థులకు తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.20వేలు, ప్రశంసాపత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. 2016 మార్చిలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రంతో పాటు ట్యాబ్ కూడా బహుకరిస్తామన్నారు. అయితే గతేడాది అక్టోబరులో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సదరు విద్యార్థులకు ప్రశంసాపత్రం, నగదు పురస్కారాలు మాత్రమే అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ట్యాబ్‌ల కోసం గత ఏడాదిగా విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. ఇప్పటికే ప్రథమ ఇంటర్ పూర్తి చేసుకుని ద్వితీయ ఇంటర్ సగానికి వచ్చారు. మరికొందరు పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరారు. సదరు విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానం వృద్ధి చేసుకునేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఒక్కో మండలానికి 6వ వరకు సరఫరా చేశారు. 2016లో ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థుల జాబితాలు విద్యాశాఖాధికారుల వద్ద ఉన్నాయి. ఆ మేరకు సదరు విద్యార్థులకు మండల కేంద్రాల్లో ఒకట్రెండు రోజుల్లో ట్యాబ్‌లు అందజేస్తారు. గంపలగూడెం మండలంలో ఆరుగురు విద్యార్థులకు 2016లో ప్రతిభా పురస్కారాలు అందజేయగా సదరు విద్యార్థులకు ట్యాబ్‌లుగా వచ్చాయని ఎంఈవో సోమశేఖర్‌నాయక్ తెలిపారు.

నిరీక్షణ ఫలించింది: వి.శివచంద్రప్రియ, గంపలగూడెం

గతేడాది ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యాను.. అప్పట్లో నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ట్యాబ్ అందజేయడంలో నెలల తరబడి జాప్యం కావడంతో నిరాశకు గురయ్యాను. విజయవాడలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. సాంకేతిక విజ్ఞానానికి ట్యాబ్ అవసరం. ప్రభుత్వం ఇపుడు అందజేస్తుందని తెలియడంతో ఎంతో సంతోషంగా ఉంది. మా నిరీక్షణ ఫలించింది.

సద్వినియోగం చేసుకుంటాను: వి.కృష్ణహనీత, గంపలగూడెం

పాలిటెక్నిక్ అభ్యసిస్తున్న నాకు ట్యాబ్ ఎంతో అవసరం. గతేడాది నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదిగా ట్యాబ్ కోసం ఎదురు చూస్తున్నాను. ఇపుడు ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు ట్యాబ్‌లు కూడా ఇస్తున్నట్లు అధికారులు చెప్పడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తోన్న చేయూత అభినందనీయం. ట్యాబ్ సద్వినియోగం చేసుకుంటాను.

లండన్ సదస్సులో పాల్గొనాలంటూ...
డాక్టర్ మన్నం కృష్ణమూర్తికి ఆహ్వానం



హైదరాబాద్: శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలపై సెప్టెంబరు 13 నుంచి రెండు రోజుల పాటు లండన్‌లో నిర్వహించే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వర్క్‌టీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి డాక్టర్ మన్నం కృష్ణమూర్తికి ఆహ్వానం అందింది. అంతర్జాతీయ సమాఖ్య ఆధ్వర్యంలో లండన్‌లోని సుప్రసిద్ధ విద్యా సంస్థ, ఇంపీరియల్ కళాశాలలో నిర్వహించే ఈ సదస్సులో తీర ప్రాంతాల్లోని భూగర్భ జలాల గుణాత్మక విశ్లేషణ, రసాయన పరిశీలన అనే అంశాలపై ప్రసంగించనున్నట్లు కృష్ణమూర్తి తెలిపారు. 'ఈనాడు' ప్రతిభ, అంతర్జాల విభాగంలో ఆయన విషయ నిపుణులుగా ఉన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

పరిటాల (కంచికచర్ల గ్రామీణం న్యూస్‌టుడే): జాతీయ రహదారిపై వేగాన్ని నియంత్రించడానికి ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్‌ను ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పరిటాల ఫ్లైఓవర్ సమీపంలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు నందిగామ నుంచి విజయవాడ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఎస్.కిరణ్ పరిటాల సమీపంలో వేగాన్ని నియంత్రించే స్పీడ్‌బ్రేకర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. చెవి నుంచి తీవ్ర రక్తస్రావమైంది. పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రుడిని జాతీయ రహదారి అంబులెన్సులో విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో గాయపడిన కిరణ్

స్థాయీ సంఘం సభ్యులుగా నామినేషన్ల దాఖలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్థాయీ సంఘం సభ్యులుగా అధికార తెదేపాకు చెందిన పలువురు సభ్యులు తమ నామినేషన్ పత్రాలను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌కు బుధవారం అందజేశారు. పూర్వపు సభ్యుల పదవీ కాలం ప్రస్తుతం పూర్తికావడంతో మరో ఏడాది కాలానికి ఆరుగురు సభ్యులను పార్టీ తిరిగి ఎంపిక చేసింది. దీంతో వారు తమ నామినేషన్లను మేయర్ కోనేరు శ్రీధర్, ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు, పలువురు కార్పొరేటర్ల సమక్షంలో ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ మేరకు స్థాయీ సంఘం సభ్యులుగా దేవినేని అపర్ణ నామినేషన్ దాఖలు చేయగా, ఆమె అభ్యర్థిత్వాన్ని కె.ఎన్.వి. శేషారాణి బలపర్చారు. మరో కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ నామినేషన్‌ను గుండారపు హరిబాబు బలపర్చగా, బుగత ఉమామహేశ్వరి నామినేషన్‌ను కె.దుర్గాభవానీ బలపర్చారు. ఇక కనపర్తి వెంకటేశ్వరరావు నామినేషన్‌ను వి.హరనాథస్వామి బలపర్చగా, కార్పొరేషన్ కొత్త రమాదేవి నామినేషన్‌ను వి.కృష్ణకుమారి బలపర్చారు. ఇక కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ప్రతిపాదనను ఉమ్మడి వెంకటేశ్వరరావు బలపర్చగా, వీరంతా తమ నామినేషన్ పత్రాలను ముందుగా పూర్తిచేసి ఆపై అధికారులకు అందజేశారు. ప్రస్తుతం దాఖలైన నామినేషన్ల మొత్తాన్ని గురువారం వీటిని పరిశీలిస్తారు.



అదనపు కమిషనర్‌కు నామినేషన్లు అందజేస్తున్న కార్పొరేటర్లు

మార్కెట్‌లోకి టీవీఎస్ ఎక్సెల్-100

పటమట (విజయవాడ): టీవీఎస్ మోటార్ కంపెనీ సంస్థ సరికొత్త పరిజ్ఞానంతో రూపొందించిన ఎక్సెల్ 100ను సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.వైద్యనాథన్ విజయవాడ మార్కెట్‌లోకి విడుదల చేశారు. బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీవీఎస్ ఎక్సెల్ 100 పద్దెనిమిది నెల్లలో 10 లక్షల మైలు రాయిని చేరుకుందన్నారు. బీఎస్-4 సాంకేతికతతో రెండు రూపాంతరాల్లో టీవీఎస్ ఎక్సెల్ 100, టీవీఎస్ ఎక్సెల్ 100 కంఫర్ట్‌గా అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ప్రత్యేక పథకాలు రూ.4,999 డౌన్ పేమెంట్ పథకం, సున్నా శాతం వడ్డీ పథకం, రూ.2వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనం ఆరు రంగుల్లో లభ్యమవుతోందని తెలిపారు.



టీవీఎస్ ఎక్సెల్-100ను మార్కెట్‌లోకి విడుదల చేసిన వైద్యనాథన్

రెవెన్యూ శాఖలో ఐటీ వినియోగసేవలకుగాను స్వాతంత్ర్యదినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి ప్రశంసాపత్రం అందుకున్న ఉపకలెక్టర్, ప్రస్తుత ఓఎస్డీ పి.రంజిత్ బాషాను బుధవారం అభినందిస్తున్న ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నారాలోకేష్. - ఈనాడు, విజయవాడ



ప్రతిభ

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857

వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: రూ.16,400 - 49,870

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్‌ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు

★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు

★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.

✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.

✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.

✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.

✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.

✪ జువాలజీ - 1.

✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.

✪ మ్యాథమెటిక్స్ - 1.

✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)

✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**